




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక :124 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 8 జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :124 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 8 JANUARY 2025 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur*


## అప్పుడందరూ వెతుక్కుంటూ
# కుప్పం వస్తారు

- కుప్పంలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటన
- వివిధ నిర్మాణాలకు శంకుస్థాపన
- అనంతరం 'స్వర్ణ కుప్పం' సభకు హాజరు
- కుప్పం వచ్చే ప్రజల ఆయుష్షు పెరిగేలా చర్యలు తీసుకుంటామన్న చంద్రబాబు
- 2047 నాటికి కుప్పంను దేశంలోనే ఆదర్శ నియోజకవర్గం చేస్తామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:సొంత నియోజకవర్గం కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన నేడు రెండో రోజు కూడా కొనసాగింది. కుప్పం లో పలు నిర్మాణ పనులకు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. మదర్ డెయిరీ, స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణాల భూమిపూజలో పాల్గొన్నారు. కడా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశారు. వివిధ కంపెనీల ప్రతినిధులతోనూ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన 'స్వర్ణ కుప్పం' సభలో చంద్రబాబు ప్రసంగిస్తూ... రానున్న 23 ఏళ్లలో కుప్పం భారతదేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంలా ఉండాలని అన్నారు. ఎవరన్నా చదువుకోవాలంటే బెంగళూరుకు వెళ్లడం కాదు, కుప్పానికి రావాలి... అలాంటి విద్యాసంస్థలను ఇక్కడికి తీసుకువస్తామని వివరించారు. ఇవన్నీ కాకుండా, అత్యంత నివాసయోగ్యమైన ప్రదేశంగా కుప్పంను తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. కుప్పానికి వచ్చే ప్రజలకు ఆరోగ్యం పెరగాలి... సాధారణంగా బెంగళూరు కంటే కుప్పం వచ్చే వాళ్లకు 20-30 ఏళ్లు ఎక్కువగా ఆయుష్షు పెరిగే పరిస్థితి వస్తే... అప్పుడందరూ వెతుక్కుంటూ కుప్పానికి వస్తారు అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అంత పరిశుభ్రమైన ప్రాంతంగా కుప్పంను తయారు చేస్తాం అని స్పష్టం చేశారు. అందుకు మీ అందరి సహకారం అవసరం అని అన్నారు. అంతేగాకుండా, కుప్పంను ఒక టూరిస్ట్ హబ్ గా మార్చుతామని, వీకెండ్ లో బెంగళూరు నుంచి ఇక్కడికి వచ్చేలా చేస్తామని చెప్పారు. ఇక, నిడమూరులో ఇళ్లపై సోలార్ కరెంటు ఉత్పత్తికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో ప్రకృతి సేద్యం బాగా విస్తరించాల్సిన అవసరం ఉందని, ప్రకృతి సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు మంచి ధర వస్తుందని అన్నారు. మైక్రో కిరాణా దుకాణాల యజమానులకు లాభాలు రావాలని ఆకాంక్షిస్తున్నట్టు చంద్రబాబు తెలిపారు. టాటా సంస్థ సహకారంతో అందరికీ అధునాతన వైద్య చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.

## గ్రీన్ స్కిల్లింగ్‌పై స్వనీతి ఇనిషియేటివ్ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం

- గ్రీన్ ఎనర్జీ రంగంలో యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం
- మంత్రి లోకేశ్ సమక్షంలో స్వనీతి, ఏపీఎస్ఎస్‌డీసీ ఎంఓయూ
- పరిశోధన, డేటా, పబ్లిక్ సర్వీస్ డెలివరీలో స్వనీతి ఇనిషియేటివ్ సంస్థకు గొప్ప అనుభవం



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో గ్రీన్ స్కిల్లింగ్ అభివృద్ధి కోసం స్వనీతి ఇనిషియేటివ్ సంస్థతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) కీలక ఒప్పందం చేసుకుంది. ఉండవల్లి నివాసంలో రాష్ట్ర మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఈ మేరకు ఎంఓయూ కుదిరింది. ప్రముఖ సామాజిక సంస్థ అయిన స్వనీతి ఇనిషియేటివ్ రాష్ట్రంలో పౌరసేవలను మెరుగుపరిచి, అట్టడుగువర్గాల అభివృద్ధికి అవసరమైన విధానాల రూపకల్పన చేస్తుంది. పరిశోధన, డేటా, పబ్లిక్ సర్వీస్ డెలివరీలో అనుభవం కలిగిన స్వనీతి ఇనియేటివ్ సంస్థ సమాజంలో వెనుకబాటుకు గురైన వారి జీవితాల్లో మార్పు కోసం కృషిచేస్తోంది. స్కిల్లింగ్‌కు సంబంధించి స్కిల్ డెవలప్‌మెంట్ వర్క్‌కు పూర్తిస్థాయి మద్దతు ఇస్తుంది.

వివరాలు 2లో..

## ఆ తల్లి ఆవేదనకు బదులిచ్చే ధైర్యం ఉందా పవన్ కల్యాణ్?

- ఇటీవల రాజమండ్రిలో గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్
- ఈవెంట్ నుంచి తిరిగి వెళుతూ రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి
- పవన్ కల్యాణ్ పై మండిపడుతున్న వైసీపీ నేతలు



పెన్ పవర్ డెస్క్:రాజమండ్రిలో గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు హాజరై తిరిగి వెళుతున్న ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో మృత్యువా తపడడం తెలిసిందే. ఈ సినీ ఈవెంట్ కు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరైన నేపథ్యంలో, వైసీపీ నేతలు ఆయనను టార్గెట్ గా చేసుకుని

వివరాలు 2లో..

## ఆరోగ్యశ్రీ సేవలను ఆసుపత్రులు ఆపేశాయి

- పేదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న విడదల రజని
- ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారని విమర్శ
- ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్



పెన్ పవర్ డెస్క్:పేదల ఆరోగ్యం పట్ల కూటమి ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజని విమర్శించారు. ఆరోగ్యశ్రీ పథకం పేదలకు సంజీవనిలాంటిదని చెప్పారు. ఆరోగ్యశ్రీని రాజశేఖరరెడ్డి తీసుకొచ్చారని... ఆ పథకాన్ని జగన్ మరింత బలోపేతం చేశారని తెలిపారు. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ను ప్రస్తుత

వివరాలు 2లో..

## ఎంపీ అవినాశ్ రెడ్డి పీఏ రాఘవరెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



- సోషల్ మీడియాలో అసభ్య పోస్టుల వ్యవహారం
- అవినాశ్ రెడ్డి పీఏ రాఘవరెడ్డిపై అభియోగాలు
- రాఘవరెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరించిన హైకోర్టు
- పులివెందులలోని అతడి నివాసంలోనే అదుపులోకి తీసుకున్న పోలీసులు

పెన్ పవర్ డెస్క్:చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్, అనితలపై సోషల్ మీడియాలో అసభ్య పోస్టుల వ్యవహారంలో వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి పీఏ రాఘవరెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు.

వివరాలు 2లో..

## ఈవీఎం ట్యాంపరింగ్ జరుగుతోందనేది
# నిరాధార ఆరోపణ

- ఈవీఎంల ట్యాంపరింగ్ జరుగుతోందని రాజకీయ పార్టీల ఆరోపణలు
- మీడియా ముందుకువచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్
- ఈవీఎంలపై సందేహాలు అక్కర్లేదని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్: కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ ఇవాళ ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈవీఎం ట్యాంపరింగ్ జరుగుతోందనేది నిరాధార ఆరోపణ అని స్పష్టం చేశారు. ఈవీఎంలు అత్యంత భద్రతతో కూడినవని, ఈవీఎంలపై సందేహాలు అక్కర్లేదని పేర్కొన్నారు. ర్యాండమ్ గా వీవీ ప్యాట్ లలోని స్లిప్పులను లెక్కిస్తున్నామని,

వివరాలు 2లో..




## హెచ్‌ఎంపీవీ వైరస్‌ను
# తేలిగ్గా తీసుకోవద్దు

- హెచ్‌ఎంపీవీని తేలిగ్గా తీసుకోవద్దన్న ప్రతిపక్ష బీజేపీ నేత అశోక
- ప్రజలు భయభ్రాంతులకు గురి కావొద్దనే ఉద్దేశంతో మంత్రి మాట్లాడారన్న బీజేపీ నేత
- కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేసిందని వెల్లడి

హెచ్‌ఎంపీవీ వైరస్‌ను తేలిగ్గా తీసుకోవద్దని కర్ణాటక బీజేపీ హెచ్చరించింది. దేశంలో హెచ్‌ఎంపీవీ కేసులు నమోదవుతున్నాయి. బెంగళూరులో ఇద్దరు చిన్నారులకు పాజిటివ్ అని తేలింది. ఈ నేపథ్యంలో కర్ణాటక ప్రతిపక్ష నేత (బీజేపీ)

వివరాలు 2లో..



## గరికపాటిపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం.. చర్యలు తీసుకుంటామన్న గరికపాటి టీమ్



- యూట్యూబ్ ఛానళ్లు, కొందరు వ్యక్తులు దుష్ప్రచారం చేస్తున్నారన్న గరికపాటి టీమ్
- వీటిని ఖండిస్తున్నామని వెల్లడి
- పరువునష్టం కేసులు వేస్తామని హెచ్చరిక

వివరాలు 2లో..

## వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ కు బెయిల్ నిరాకరణ

- మరియమ్మ హత్య కేసులో జైలుపాలైన మాజీ ఎంపీ
- బెయిల్ పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు
- ట్రయల్ కోర్టు ఆదేశాలలో జోక్యం చేసుకోబోమన్న సుప్రీం బెంచ్



పెన్ పవర్ డెస్క్:మాజీ ఎంపీ, వైసీపీ నేత నందిగం సురేశ్ కు సుప్రీంకోర్టు షాకిచ్చింది. సురేశ్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ను కొట్టివేస్తూ మంగళవారం తీర్పు చెప్పింది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మరియమ్మ హత్య కేసులో పోలీసులు నందిగం సురేశ్ ను అరెస్ట్ చేసి జైలుకు పంపారు. బెయిల్ కోసం నందిగం సురేశ్ ట్రయల్ కోర్టును ఆశ్రయించగా.. ఆయన పిటిషన్ ను కోర్టు

వివరాలు 2లో..

## ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ విజయం ఖాయం

- అభివృద్ధికి, అధికార దుర్వినియోగానికి జరుగుతున్న పోరు అని వ్యాఖ్య
- పార్టీ శ్రేణులు పూర్తి సామర్థ్యంతో సిద్ధం కావాలని పిలుపు
- ఆమ్ ఆద్మీ పార్టీ చేసిన అభివృద్ధి పట్ల ఓటర్లు విశ్వాసంతో ఉన్నారన్న మాజీ సీఎం



పెన్ పవర్ డెస్క్:ఢిల్లీ ప్రజలు అభివృద్ధి వైపే చూస్తారని, రాను న్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ విజయం ఖాయ మని మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ ధీమా

వివరాలు 2లో..

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం... హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ఉత్తర్వులు




- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం
- బుద్ధ భవన్‌లోని బీ-బ్లాక్‌లో త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు
- ఇప్పటికే హైడ్రాకు విస్తృత అవకాశాలు కల్పిస్తూ గెజిట్

వివరాలు 2లో..

## టిబెట్ పీఠభూమిలో భారీ భూకంపం...
# 95 మంది మృతి

7.1 తీవ్రతతో భారీ భూకంపం

నేలమట్టమైన భవనాలు

కొనసాగుతున్న సహాయక చర్యలు

భారత్ లోనూ ప్రకంపనలు



పెన్ పవర్ డెస్క్:శక్తిమంతమైన భూకంపం టిబెట్ ను కుదిపేసింది. రిక్టర్ స్కేలుపై 7.1 తీవ్రత నమోదైన ఈ భూకంపం కారణంగా 95 మంది మృత్యువాత పడ్డారు. 130 మంది గాయపడ్డారు. నేపాల్ సరిహద్దుకు సమీపంలో టిబెట్ పీఠభూమిలో ఉదయం భూకంపం సంభవించింది.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ద్రవ్యోల్బణం, బలహీన రూపాయే అంశాలు

కరోనా తర్వాత ప్రపంచమంతా ఎదుర్కుంటున్న అత్యంత ప్రధాన సమస్య ద్రవ్యోల్బణం. భారతదేశం ఆర్థికంగా ముందడుగు వేస్తుందని చెబుతున్నప్పటికీ.. దేశంలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సి అవసరం చాలా ఉంది. ఎందుకంటో, 2024 అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 14-నెలల గరిష్ఠ స్థాయి 6.21%కి చేరుకుంది. ఆహార ద్రవ్యోల్బణం 15-నెలల గరిష్ఠ స్థాయి 10.87%కి చేరుకుంది. 2023లో, గృహస్తుల ద్వారా వచ్చే పొదుపులు 50 ఏళ్ల కనిష్టానికి పడిపోయాయి. నగరాల్లో నివశిస్తున్న సగానికి పైగా జనం అప్పులతోనే జీవితాన్ని గడుపుతున్నారుపేదరికం తగ్గిందని చెబుతున్నప్పటికీ.. అప్పుల భారం సామాన్యుణ్ని ఊపిరి తీసుకోనివ్వడం లేదు. ఇలాంటి నేపథ్యంలో.. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సి ఉంది. అది ఎంత త్వరగా జరిగితే.. దేశంతో పాటు రాష్ట్రాలు కూడా బాగుపడే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే.. ఉఆఖ వృద్ధి చెందేలా చేయాలి. 2024 డిసెంబర్‌లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉఆఖ వృద్ధి అంచనాలను 7.2% నుండి 6.6%కి తగ్గించింది. రెపో రేటును వరుసగా పదకొండు పర్యాయాలు తగ్గించలేదు. ప్రపంచంలోనే మూడో అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే ఈ టార్గెట్ సరిపోదన్నది ప్రధానికి తెలియని విషయం కాదు.దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపడటానికి విదేశీ పెట్టుబడులను ఆకర్షించండం ప్రధాన సవాలుగా ఉంది. అయితే 2022-23, 2023-24 మధ్య 13 వేల కోట్ల రూపాయల విలువైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తగ్గాయని లెక్కలు చెబుతున్నాయి. మరోవైపు, ఎలన్ మస్క్ లాంటి కుబేరుడు భారత్‌లో పెట్టుబడి పెడతామని చెప్పి, తర్వాత తత్సారం చేయడం ప్రారంభించారు. భారత్ పర్యటనను రద్దు చేసుకోని, చైనా వైపు చూపు తిప్పారు. ఇంకోవైపు, అదానీ, అంబానీల ఆస్తి గ్రాఫ్ కూడా ఇటీవల తగ్గు మొహం పట్టింది.భారత ప్రధాని మోదీ తీరిక లేకుండా విదేశీ పర్యటనలు చేస్తున్నప్పటికీ.. అనుకున్నంతగా విదేశీ పెట్టుబడులను భారత్ ఆకర్షించలేకపోతోంది. అమెరికాలో అధికార పీఠం ఎక్కబోతున్న డొనాల్డ్ ట్రంప్ చూస్తే.. టారిఫ్‌లతో అటాక్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మోడీ బాధ్యత మరింత పెరిగింది. అంతర్జాతీయంగా భారత ఆర్థిక వ్యవస్థకు మేలు జరగాలంటే.. రూపాయిని కూడా బలోపేతం చేయాల్సి ఉంది. 2024 డిసెంబర్‌లో.. రూపాయి మూడవ వరుస సెషన్‌లో బలహీనంగా మారింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తే 85.27 వద్ద ఆల్ టైమ్ కనిష్ట స్థాయి వద్ద స్థిరపడింది. ఈ నేపథ్యంలో.. మోదీ ముందున్న పెద్ద సవాలు రూపాయిని బలోపేతం చేయడమే!ఇక, దేశంలో పేదరికం తగ్గుతుందని నివేదికలు వస్తున్నప్పటికీ.. నిరుద్యోగం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. అందుకే, మోదీ ప్రభుత్వం అర్జెంట్‌గా ఉపాధి కల్పనపై దృష్టి పెట్టాల్సి ఉంది. గత రెండేళ్లుగా 10% వద్దే చతికిలపడిన యువత నిరుద్యోగం రేటును ఈ ఏడాది అయినా మెరుగుపర్చాల్సి ఉంది. ఎకనామిక్ సర్వే ప్రకారం, దేశంలోని మొత్తం యువతలో సగం మంది కళాశాల నుండి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత కూడా ఉద్యోగాలు దొరక్క ఇబ్బంది పడుతున్నారు. పోస్ట్‌మ్యాన్ ఉద్యోగాలకు కూడా పోస్ట్ గ్రాడ్యుయేట్, పీహెచ్‌డీ హోల్డర్లు దరకాస్తు చేసుకుంటున్న పరిస్థితి ఉంది. ఒక విధంగా, దేశంలో చాలా మంది చదువుకు సంబంధించిన ఉద్యోగాలు చేయలేకపోతున్నారు.

స్వయం ఉపాధిని ఆశ్రయిద్దామనుకున్నా.. కార్పొరేట్ సంస్థలు వచ్చి చిన్నపాటి వ్యాపారాలను కూడా నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి ఉంది. ఈ సమస్యను అధిగమించాలంటే.. ప్రభుత్వం సామాన్యులకు మేలు చేసే విధంగా విధివిధానాలను రూపొందించాల్సి ఉంది. గత నాలుగేళ్లలో పారిశ్రామిక రంగానికి రూ.5.65 లక్షల కోట్లు రుణమాఫీ చేశారు. దేశంలోని అతిపెద్ద ఉపాధి సంస్థ వ్యవసాయం, షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్‌ల నుండి అన్ని రంగాల్లో రుణాల రద్దు విషయంలో అతి తక్కువ శ్రద్ధ కనబరుస్తున్నారు. కాబట్టి, ఈ సంవత్సరమైనా కేంద్రం ఉద్యోగ కల్పన నుండి స్వయం ఉపాధిలో సామాన్యుడికి సహకరించాల్సి ఉంది.ఈ ఏడాది, ఏటా 17 లక్షల మంది భారతీయులకు ఆహార కొరత మోదీ ప్రభుత్వం ముందున్న అత్యంత ముఖ్యమైన సవాలు అందరికీ ఆహారాన్ని అందించండం. ఏటా 17 లక్షల మంది భారతీయులు తగినంత ఆహారం తీసుకోకపోవడం వల్ల వచ్చే వ్యాధులతో మరణిస్తున్నట్లు నివేదికలు ఉన్నాయి. 2013 నుండి భారతదేశం ఉఆఖలో 50% పెరిగినప్పటికీ.. ప్రపంచంలోని పోషకాహార లోపం ఉన్న పిల్లలలో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మంది భారతదేశంలో నివసిస్తున్నారు. వీరిలో మూడేళ్లలోపు పిల్లల్లో సగం మంది తక్కువ బరువుతో ఉన్నారు.భారతదేశంలో పోషకాహార లోపానికి ప్రధాన కారణాలలో ఆర్థిక అసమానత ఒకటి. జనాభాలోని కొన్ని ప్రాంతాల్లో తక్కువ ఆర్థిక స్థితి కారణంగా, వారి ఆహారంలో తరచుగా నాణ్యత లోపం, పరిమాణంలోనూ తక్కువ ఉంటోంది. ఇలా పోషకాహార లోపం ఉన్న స్త్రీలకు ఆరోగ్యవంతమైన పిల్లలు పుట్టే అవకాశం తక్కువ. అధిక పోషకాహారం తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. భారతదేశంలో జాతీయ స్థూలకాయం రేట్లు 2010లో స్త్రీలకు 14%, పురుషులకు 18%గా ఉంది. కొన్ని పట్టణ ప్రాంతాలలో 40% కంటే ఎక్కువగా ఉంది. ఊబకాయం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం, క్యాన్సర్లు, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు వంటి అనేక నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులకు కారణమవుతుంది.మరోవైపు, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులతో.. సమాజానికి దీర్ఘకాలిక నష్టం ఉంది. మంచి ఆహారం తీసుకునే వారితో పోలిస్తే, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు న్యుమోనియా, క్షయ వంటి అంటు వ్యాధులకు లోనవుతారు. ఇది అధిక మరణాల రేటుకు దారితీస్తుంది. అంతేకాకుండా, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు పనిలో తక్కువ ఉత్పాదకతను కలిగి ఉంటారు. తక్కువ ఉత్పాదకత వారికి తక్కువ వేతనాన్ని అందించడమే కాకుండా వారిని పోషకాహార లోపం అనే విష వలయంలోకి నెడుతుంది.అందరికీ సమాన వేతనాలు ఉండేలా చూసుకోవడం వల్ల అందరూ మంచి ఆహారాన్ని పొందడానికి అవకాశం ఉంటుంది. గత దశాబ్దంలో వాస్తవ వేతనాల వార్షిక వృద్ధి రేటు అఖిల భారత స్థాయిలో సున్నాకి దగ్గరగా ఉంది. గత ఐదు సంవత్సరాలుగా గ్రామీణ వాస్తవ వేతనాలు 0.4% తగ్గాయి. అలాగే, వ్యవసాయ వేతనాలు 0.2% వద్ద నిలిచిపోయాయి. ఐదుగురిలో నలుగురు వ్యక్తులు 2021 నాటికి రూ.515 కంటే తక్కువ సంపాదిస్తున్నారు. అయితే, సామాజిక-ఆర్థిక సంక్షేమంలో మెరుగుదల ఉంటే.. పిల్లల పోషకాహారం కూడా మెరుగుపడుతుందని ఆరోగ్య నిపుణులు కూడా భావిస్తున్నారు. కాబట్టి, దేశంలో ప్రజల ఆరోగ్యంతో పాటు దేశ ఆర్థిక స్థితి మెరుగుపడాలన్నా మోడీ ప్రభుత్వం ఈ సవాళ్లను పరిష్కారించే దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.ఇక, దేశంలో అట్టడుగున ఉన్నవారికి గౌరవం కల్పించాలనే డిమాండ్ కూడా ఉంది. ఇందులో భాగంగా.. ముఖ్యంగా, మాన్యువల్ స్కావెంజింగ్ నిషేధాన్ని సరిగ్గా అమలు చేయాల్సి ఉంది. మాన్యువల్ స్కావెంజింగ్ 2013లో నిషేధించబడినప్పటికీ.. 2018-2020 మధ్య, మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంక్‌లను శుభ్రం చేయడం వల్ల 443 మంది మరణించారు. ఇక, మోడీ పాలనలో నిజానిజాలను బయటకు తీసుకొచ్చే జర్నలిస్టుల మీద దాడులు మరింత పెరిగాయన్నది స్పష్టంగా లెక్కలు చెబుతున్న వాస్తవాలు.2019 నుండి.. 100 బిల్లులు, రెండు గంటలలోపే ఆమోదించబడ్డాయి. 17వ లోక్‌సభలో, పార్లమెంటులో ప్రవేశపెట్టిన 10 బిల్లుల్లో 9 బిల్లులపై ఎవర్నీ సంప్రదించలేదు.. ఒక వేళ ఏదైనా చర్చ సాగినా అది అసంపూర్తిగానే మిగిలింది. ఇలా, ఏకపక్షంగా బిల్లులు ఆమోదించిన ఘనత మోడీకి దక్కిందని విపక్షాలతో పాటు ప్రజా సంఘాలు కూడా దుమ్మెత్తి పోశాయి. అయినా, పరిస్థితుల్లో మార్పు రాలేదు. ఈ ఏడాది జరిగే లోక్ సభ సమావేశాల్లో అయినా సక్రమంగా జరుగుతుందోమో చూడాలి.ఇక, సురక్షితమైన ప్రజా మౌలిక సదుపాయాలపై కూడా విమర్శలు లేకపోలేదు. 2017-2022 మధ్య 244 రైలు ప్రమాదాలు జరిగాయి. మోర్బిలో వేలాడే వంతెన కూలిపోవడంతో 135 మంది మరణించారు. ఉత్తరకాశీ టన్నెల్‌లోకి ప్రవేశించిన తర్వాత 41 మంది కార్మికులు 17 రోజుల పాటు చిక్కుకుపోయారు. దీనికి తోడు.. దేశంలో సురక్షితమైన ఇంటర్నెట్ లోపం కారణంగా.. 2024 మొదటి తొమ్మిది నెలల్లో "డిజిటల్ అరెస్టులకు" సంబంధించిన మోసాలు రూ.1616 కోట్ల విలువైన నష్టాలను చూశాయి.ఏడాది క్రితం చట్టం ఆమోదించబడినప్పటికీ డిజిటల్ డేటా రక్షణ నియమాలు నోటిఫై చేయలేదు. ఇవన్నీ మోదీ ప్రభుత్వంపై కేవలం విమర్శలు మాత్రమే కాదు. ఇది మోదీ ప్రభుత్వం ఎదుర్కుంటున్న సవాళ్లు కూడా. మూడో టర్మ్‌లో ఆరు మాసాలు దాటిపోయిన కేంద్ర ఎన్డీయే ప్రభుత్వం, వీటన్నింటిపై ఇప్పుడు ధ్యాస పెట్టాల్సి ఉంది. మరి, ఈ కొత్త సంవత్సరంలో మోదీ ఈ సమస్యలను పరిష్కరిస్తారో లేదో చూడాలి.

# గ్రీన్ స్కిల్లింగ్‌పై స్వనీతి ఇనిషియేటివ్ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం

- మొదటి పేజీ తరువాయి

కీలకమైన రంగాలు, పరిశ్రమలను గుర్తించి, స్థిరమైన జాబ్ మార్కెట్‌ను ప్రోత్సహించడంపై దృష్టి సారిస్తుంది.

ఈ కార్యక్రమంలో స్వనీతి ఇనిషియేటివ్ ట్రస్టీ ఉమా భట్టాచార్య, స్టేట్ కన్సల్టెంట్ శివప్రసాద్, అసోసియేట్ తేజ సరియం, పాఠశాల విద్య, స్కిల్ డెవలప్ మెంట్ కార్యదర్శి కోన శశిధర్, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ గణేశ్ కుమార్, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దినేశ్ కుమార్ పాల్గొన్నారు.

ఈ ఒప్పందం ప్రకారం స్వనీతి ఇనిషియేటివ్ సంస్థ వచ్చే 4 నెలల్లో పునరుత్పాదక ఇంధన రంగానికి సంబంధించి నైపుణ్యాభివృద్ధి వ్యూహం ముసాయిదాను రూపొందించి, వ్యూహం అమలుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేస్తుంది. ఇందుకోసం రెన్యువబుల్ ఎనర్జీ సెక్టార్ కోసం స్కిల్ ల్యాండ్ స్కేప్ అసెస్ మెంట్ చేస్తుంది. కీలకమైన వాటాదారులతో (పరిశ్రమ, పరిశ్రమ సంఘాలు, క్లస్టర్ సంఘాలు, శిక్షణా సంస్థలు - ఐటీఐలు, వీటీసీ, నైపుణ్య విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్ కళాశాలలు మొదలైనవి) సంప్రదింపులు జరిపి నివేదిక రూపొందిస్తుంది.

జర్మనీ, అమెరికా బృందాలు, సెక్టార్ నిపుణులు, గ్రీన్ ఎనర్జీ రంగ నిపుణుల ఆలోచనలను పంచుకునేందుకు కీలకమైన భాగస్వాములతో వర్క్‌షాప్‌లు కండక్ట్ చేస్తుంది. కీలక వాటాదారుల భాగస్వామ్యంతో వ్యూహాన్ని ఖరారు చేస్తుంది. ఏపీఎస్ఎస్‌డీసీ సంస్థ... తమ ప్రధాన కార్యాలయం నుంచి పని చేసే స్వనీతి బృందానికి ప్రత్యేకంగా నైపుణ్య గణన, ఇన్ సైట్ ఇన్ఫర్మేషన్, గ్రీన్ స్కిల్లింగ్ అభివృద్ధికి సంబంధించిన ఇతర సమాచారం అందిస్తుంది. టెక్నికల్ కన్సల్టెంట్లు ఏపీఎస్ఎస్‌డీసీ తాడేపల్లి కార్యాలయంలో పనిచేయడానికి అవసరమైన స్థలాన్ని అందిస్తుంది. అనంతపురం, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, కర్నూలు, నెల్లూరు జిల్లాల్లోని గ్రీన్ ఎనర్జీకి సంబంధించిన ప్రభుత్వ శాఖల విశ్లేషణలు, వారితో సంప్రదింపుల కోసం సంబంధిత ప్రభుత్వ శాఖల యాక్సెస్ ఇచ్చి, సంబంధిత సమాచారాన్ని అందిస్తుంది.

### స్వనీతి ఇనిషియేటివ్ సంస్థ చేపట్టే కార్యక్రమాలు

1. అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూలు, నెల్లూరులలో గ్రీన్ ఉద్యోగాల కల్పనకు గల అవకాశాలను అంచనా వేయడానికి బేస్‌లైన్ సర్వే నిర్వహిస్తుంది. అలాగే కాకినాడ, గోదావరి, వైజాగ్‌లలో గ్రీన్ ఎనర్జీ పరిశ్రమ, సంబంధిత నైపుణ్య అవకాశాలను కూడా అంచనా వేస్తుంది.
2. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రభుత్వ బాధ్యతలను వివరిస్తూ భవిష్యత్తు అభివృద్ధి అంచనాలను రూపొందిస్తుంది.
3. గ్రీన్ స్కిల్లింగ్ రంగంలో అభివృద్ధికి అనుగుణంగా ఏమేరకు మానవవనరులు అవసరమో గుర్తిస్తుంది.
4. గ్రీన్ ఎనర్జీ నైపుణ్య అవసరాలపై ప్రత్యేకంగా దృష్టి సారించి, ఏపీఎస్ఎస్‌డీసీ నుంచి అవసరమైన డేటా లేదా సమాచారాన్ని సేకరించి విశ్లేషిస్తుంది.
5. ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో అమలుచేస్తున్న గ్రీన్ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లను సమీక్షిస్తుంది. నైపుణ్యం కలిగిన మానవ వనరులకు అవసరమైన విద్యా కార్యక్రమాలను అన్వేషిస్తుంది.
6. ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, స్కిల్ హబ్‌లు, స్కిల్ స్పోక్స్ మొదలైన వాటిలో పరిశ్రమల అలైన్డ్ ట్రైనింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేయడానికి ప్రోగ్రామ్ రూపకల్పనలో మద్దతునిస్తుంది.
7. నైపుణ్య శిక్షణ, ఉపాధికి సంబంధించి రాష్ట్రంలో సహకారాన్ని కలిగి ఉండటానికి జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమ సంస్థలతో అనుసంధానం చేయడంలో ఏపీఎస్ఎస్‌డీసీకి మద్దతునిస్తుంది.
8. కేంద్ర ప్రభుత్వ పథకాలను సమీక్షించి పబ్లిక్, నిరుద్యోగ యువత, నైపుణ్యం కలిగిన అభ్యర్థుల ఉపాధి కోసం పరిశ్రమతో పాటు లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ తో అనుసంధానానికి ప్రణాళిక తయారీలో కీలకమైన ఇన్‌పుట్‌లను అందిస్తుంది.
9. సూచికల ప్రస్తుత స్థితి, పురోగతిని సమీక్షించడానికి సమగ్ర ప్రభావ అంచనాలను రూపొందిస్తుంది.
10. స్కిల్ అసెస్‌మెంట్, మ్యాపింగ్‌లో పేరొందిన ప్రీమియర్ అకడమిక్ ఇన్‌స్టిట్యూట్‌ల భాగస్వామ్యంతో అనుభవజ్ఞులైన సాంకేతిక కన్సల్టెంట్‌లను నియమిస్తుంది.

## వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ కు బెయిల్ నిరాకరణ

- మొదటి పేజీ తరువాయి

తోసిపుచ్చింది. దీంతో ఆయన సుప్రీంకోర్టులో అప్పీల్ చేశారు. మాజీ ఎంపీ పిటిషన్ ను విచారించిన సుప్రీంకోర్టు జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం తీర్పు చెబుతూ.. తనపై నమోదైన క్రిమినల్ కేసుల వివరాలను దాచారనే కారణంతో ట్రయల్ కోర్టు నందిగం సురేశ్ బెయిల్ పిటిషన్ తిరస్కరించిందని గుర్తుచేసింది. దీంతో ట్రయల్ కోర్టు ఆదేశాలలో తాము కల్పించుకోబోమని పేర్కొంటూ మాజీ ఎంపీ బెయిల్ పిటిషన్ ను తోసిపుచ్చింది.

### మరియమ్మ హత్య కేసు..

తుళ్లూరు మండలం వెలగపూడికి చెందిన ఎస్సీ మహిళ మరియమ్మ 2020లో హత్యకు గురైంది. అప్పట్లో ఏపీ సీఎం వైఎస్ జగన్ తమను మోసం చేశారని మరియమ్మ బహిరంగంగా దూషించింది. తనకు పెన్షన్ ఆపేశారని, ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని మండిపడింది. దీంతో నందిగం సురేశ్ అనుచరులు మరియమ్మ ఇంటిపై దాడి చేశారు. మరియమ్మను తీవ్రంగా కొట్టి చంపేశారు. ఫిర్యాదు చేసినా అప్పట్లో పోలీసులు పట్టించుకోలేదని, కేసును పక్కన పెట్టారని మరియమ్మ కుమారుడు ఆరోపించాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి నారా లోకేశ్ ను కలిసి న్యాయం చేయాలంటూ మరియమ్మ కుమారుడు విజ్ఞప్తి చేశాడు. మంత్రి లోకేశ్ ఆదేశాలతో కేసు దర్యాప్తులో వేగం పెంచిన పోలీసులు.. మాజీ ఎంపీ నందిగం సురేశ్ ను అరెస్టు చేసి జైలుకు పంపించారు.

## ఆ తల్లి ఆవేదనకు బదులిచ్చే ధైర్యం ఉందా పవన్ కల్యాణ్?

- మొదటి పేజీ తరువాయి

విమర్శనాస్త్రాలు సంధించారు.

తాజాగా, మాజీ మంత్రి రోజా కూడా పవన్ కల్యాణ్ పై ధ్వజమెత్తారు. మృతుల్లో ఒకరి తల్లి తీవ్రంగా రోదిస్తున్న వీడియోను ఎక్స్ లో పోస్టు చేసిన రోజా.... కన్నబిడ్డను కోల్పోయిన ఆ తల్లి ఆవేదనతో అడుగుతున్న ప్రతిమాటకు సూటిగా బదులిచ్చే ధైర్యం ఉందా పవన్ కల్యాణ్? అని ప్రశ్నించారు. ఆత్మ పరిశీలన చేసుకోండి... అధికారమదంతో కాకుండా మానవత్వంతో మాట్లాడండి! అంటూ రోజా ట్వీట్ చేశారు.

## ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ విజయం ఖాయం

- మొదటి పేజీ తరువాయి

వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు అభివృద్ధికి, అధికార దుర్వినియోగానికి మధ్య జరుగుతున్న పోరు అన్నారు. నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ మాట్లాడుతూ... ఎన్నికల తేదీలు వచ్చాయని... పార్టీ శ్రేణులు పూర్తి సామర్థ్యంతో ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.పదేళ్లలో ఆమ్ ఆద్మీ పార్టీ చేసిన అభివృద్ధి పట్ల ఓటర్లు పూర్తి విశ్వాసంతో ఉన్నారని వ్యాఖ్యానించారు. అందుకే వారు తమ పార్టీ వైపే చూస్తారని భావిస్తున్నామన్నారు. ఈ ఎన్నికల్లో కచ్చితంగా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలే తమ బలమన్నారు. కార్యకర్తల బలం ముందు ప్రతిపక్ష వ్యవస్థలన్నీ విఫలమవుతాయన్నారు.

## టిబెట్ పీఠభూమిలో భారీ భూకంపం... 95 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

టిబెట్ లోని షిజాంగ్ నగరానికి సమీపంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్టు యూఎస్ జియోలాజికల్ సర్వే (యూఎస్ జీఎస్) గుర్తించింది. ఒక్కసారిగా భూమి ఊగిపోవడంతో ప్రజలు ఇళ్లలోంచి పరుగులు తీశారు. అనేక భవనాలు నేలమట్టం అయ్యాయి. భారీ భూకంపం తర్వాత టిబెట్ భూభాగంలో భూమి దాదాపు 50 సార్లు కంపించింది. వీటి తీవ్రత రిక్టర్ స్కేలుపై 5కి లోపే నమోదైంది. కాగా, ఈ భూకంపం ప్రభావం భారత్ లోని ఉత్తరాది రాష్ట్రాల్లోనూ కనిపించింది. దేశ రాజధాని ఢిల్లీ పరిసర ప్రాంతాలు, బీహార్, బెంగాల్ రాష్ట్రాల్లో స్వల్ప ప్రకంపనలు వచ్చాయి. అటు, టిబెట్ లో భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శిథిలాల తొలగింపు కొనసాగేకొద్దీ, మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## ఆరోగ్యశ్రీ సేవలను ఆసుపత్రులు ఆపేశాయి

- మొదటి పేజీ తరువాయి

ఏపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు.

ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులకు రూ. 3 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని... బకాయిలను ప్రభుత్వం చెల్లించపోవడంతో ఆరోగ్యశ్రీ సేవలను ఆసుపత్రులు ఆపేశాయని విడదల రజని అన్నారు. ఓటు వేసి గెలిపించినందుకు ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నారని చెప్పారు. ప్రజల ఆరోగ్య బాధ్యత ప్రభుత్వానిది కాదనే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. 2019లో జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.637 కోట్ల పాత ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని రజని డిమాండ్ చేశారు.

## ఈవీఎం ట్యాంపరింగ్ జరుగుతోందనేది నిరాధార ఆరోపణ

- మొదటి పేజీ తరువాయి

వీవీ ప్యాట్ స్లిప్పుల లెక్కింపులో ఇప్పటివరకు ఎక్కడా తేడా రాలేదని తెలిపారు. పోలింగ్ శాతం పెరుగుదలపైనా తప్పుడు ప్రచారం జరుగుతోందని అన్నారు. పోలింగ్ సమయం ముగిసే సమయానికి ఎంతో పోలింగ్ శాతం నమోదైందో ఒకసారి ప్రకటిస్తున్నామని రాజీవ్ కుమార్ తెలిపారు. పోలింగ్ సమయం ముగిశాక... అప్పటికే క్యూలైన్లలో ఉన్నవారు ఓటేస్తున్నారని, కొన్ని చోట్ల రాత్రి 8 గంటల వరకు కూడా పోలింగ్ జరుగుతోందని వెల్లడించారు. అందువల్ల పోలింగ్ శాతంపై చివరి లెక్కలు ఆలస్యంగా వస్తున్నాయని వివరించారు.

గత కొన్నేళ్లుగా ఎన్నికల్లో ఓడిపోయిన రాజకీయ పార్టీలు ఈవీఎంలను నిందిస్తుండడం తెలిసిందే. ఈవీఎంల ట్యాంపరింగ్ జరుగుతోందంటూ పలు పార్టీలు గగ్గోలు పెడుతున్నాయి. ఈ ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం పైవిధంగా స్పందించింది.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం... హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ఉత్తర్వులు

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నగరంలోని బుద్ధ భవన్ బీ-బ్లాక్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలో ఇక్కడ పోలీస్ స్టేషన్ ఏర్పాటు కానుంది. హైడ్రాకు విస్తృత అధికారాలను కల్పిస్తూ ఇప్పటికే ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.హైదరాబాద్ పరిధిలోని చెరువులు, ఇతర ఆస్తులను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది. అయితే, హైడ్రా ఏర్పాటుపై ప్రశ్నలు వచ్చాయి. దీంతో జీహెచ్ఎంసీ చట్టం 1955ను సవరించారు. చెరువులు, ఆస్తులను కాపాడేందుకు అధికారిని లేదా సంస్థను ఏర్పాటు చేసే అధికారాన్ని ప్రభుత్వానికి కట్టబెడుతూ జీహెచ్ఎంసీ చట్టంలో 374 బీ సెక్షన్‌ను చేర్చారు.

## గరికపాటిపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం.. చర్యలు తీసుకుంటామన్న గరికపాటి టీమ్

పెన్ పవర్ డెస్క్:కొన్ని యూట్యూబ్ ఛానళ్లు, కొందరు వ్యక్తులు ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన టీమ్ తెలిపింది. గరికపాటిపై వారు చేస్తున్న ఆరోపణలు అసత్యమని పేర్కొంది. వేర్వేరు ఘటనల్లో ఎవరెవరికో ఆయన క్షమాపణలు చెప్పినట్టు, ఆయన గౌరవానికి భంగం కలిగించేలా ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. పారితోషికాలు, ఆస్తుల విషయంలో కూడా అసత్య ప్రచారం చేస్తున్నారని తెలిపింది. వీటిని తాము ఖండిస్తున్నామని... తప్పుడు ప్రచారం చేస్తున్న యూట్యూబ్ ఛానళ్లు, వ్యక్తులపై పరువునష్టం కేసులు వేస్తామని హెచ్చరించింది. వీరి దుష్ప్రచారంతో గరికపాటి కుటుంబ సభ్యులు, ఆయన అభిమానులు కలత చెందుతున్నారని తెలిపింది.

## ఎంపీ అవినాశ్ రెడ్డి పీఏ రాఘవరెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

- మొదటి పేజీ తరువాయి

అతడిని అరెస్ట్ చేసే అవకాశాలుండడంతో... వైసీపీ కార్యకర్తలు భారీగా పులివెందుల పోలీస్ స్టేషన్ వద్దకు తరలివచ్చారు. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రారెడ్డితో అసభ్య పోస్టులు పెట్టించాడని రాఘవరెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. అటు... ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులోనూ రాఘవరెడ్డి ఏ20 నిందితుడిగా ఉన్నాడు.

పులివెందులలోని రాఘవరెడ్డి నివాసానికి వెళ్లిన పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల ఏపీ హైకోర్టు రాఘవరెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ ను తిరస్కరించింది. ఈ నేపథ్యంలోనే, ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకుని పులివెందుల పీఎస్ కు తరలించారు.

## హెచ్‌ఎంపీవీ వైరస్‌ను తేలిగ్గా తీసుకోవద్దు

- మొదటి పేజీ తరువాయి

ఆర్.అశోక మాట్లాడుతూ... ఈ వైరస్‌ను తేలిగ్గా తీసుకోవద్దన్నారు. కొత్త వైరస్ పట్ల ప్రజలు భయాందోళనకు గురికావొద్దనే ఉద్దేశంతో మంత్రి దినేశ్ గుండూరావు అదేమంత ప్రమాదకరం కాదన్న రీతిలో మాట్లాడారన్నారు.

దాని గురించి ఏమీ తెలియనప్పుడు హెచ్ఎంపీవీని తేలికగా తీసుకోరాదన్నారు. హెచ్ఎంపీవీ చైనాలో బీభత్సం సృష్టిస్తోందన్నారు. అక్కడి చిన్నారులు ఆసుపత్రి పాలయ్యారని అన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేసిందన్నారు.వ్యాధి వచ్చినప్పుడు కాకుండా... రాకముందే జాగ్రత్తలు తీసుకోవడం మంచిదన్నారు. ఈ వైరస్ ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతోందన్నారు. జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హెచ్ఎంపీవీని ఎలా ఎదుర్కోవాలో ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆక్సిజన్ సిలిండర్ల లభ్యత, ఐసీయూ బెడ్ల వంటి సదుపాయాలపై దృష్టి సారించాలన్నారు.

# మోడీ సభను విజయవంతం చేయండి...



● ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం.

**గాజువాక పెన్ పవర్, జనవరి 07 :**గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నాయకులు,కార్యకర్తలు మరియు ఆర్పి లతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 8వ తారీఖున ప్రధానమంత్రి నరేంద్ర మోది విశాఖపట్నం పర్యటనలో భాగంగా ఏయూ మైదానంలో జరగబోయే బహిరంగ సభకు ప్రజలను అత్యధిక సంఖ్యలో తరలించి విజయవంతం చేయాలని నాయకులకు, కార్యకర్తలను కోరారు . యన్ డి ఏ ప్రభుత్వం ఏర్పాటు అయినా తరువాత తొలిసారి ఆంధ్రప్రదేశ్ కు ప్రధాని మోది వస్తున్నారని ప్రధానికి ఘన స్వాగతం పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు రాజన్ రాజు, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, జిల్లా కార్యదర్శి కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ, ఆర్పిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా


## ప్రధాని మోడీ సభను విజయవంతం చేయండి






● కూటమి విజయానికి కారణమైన వీర మహిళల కు ధన్యవాదాలు

● రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్. ఎమ్మెల్యే వంశీ

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 7:** దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు శ్వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన వీర మహిళలు తో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్. ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విశాఖ నగరం నలుమూలల నుంచి 1000మంది పార్టీ మహిళలు పాల్గొన్నారు. ప్రధాని మోడీ విశాఖ పర్యటన విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. కూటమి అధికారంలోకి రావడానికి కృషి చేసిన మహిళలను ఈ సందర్భంగా వీర మహిళలను అయన అభినందించారు. రానున్న రోజుల్లో వీర మహిళలందరికి, ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉండే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. నియోజకవర్గాల వారిగా కమిటీల్లో ప్రతి ఒక్కరికి గుర్తింపు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, వివిధ నియోజకవర్గ ఇన్చార్జి లు, ఉత్తరాంధ్ర జిల్లాల కో అర్డినేటర్లు,జీవీఎంసీ మహిళా కార్పొరేటర్లు, మహిళావార్డ్ అధ్యక్షులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఏ.యూ గ్రౌండ్ లోప్రధానీ సభ ఏర్పాట్లు పర్యవేక్ష ణ





హెూం మంత్రి వంగలపూడి అనిత

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జనవరి 07. :**పోలీస్ ఉన్నతాధికారులకు పలు సూచినలు చేసిన హెూం మంత్రి. ప్రధానీ మోదీ రాక కోసం ఆంధ్రప్రదేశ్ ఎదురుచూస్తుంది. ఏర్పాట్లు శరవేగం గా జరుగుతున్నాయి. వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు ప్రధానీ శంకుస్థాపన చేయ నున్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో బల్క్ డ్రగ్ పార్క్ శంకస్థాపన చేయనున్నారు. ప్రధాని మోదీకి ప్రత్యేకమైన ధన్యవాలు. ప్రజలు ప్రధానీ పర్యటనను విజయవంతం చేయాలి.
219 నుండి 2024 వరకు పాయకరావుపేటలో ఒక్క కంపెనీ కూడా రాలేదు. ఇప్పుడు బల్స్ డ్రగ్ పార్క్,స్టీల్ ఫ్లాంట్ రాబోతున్నాయి. పెద్దసంఖ్య లో ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. పర్యావ రణకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. పార్కింగ్ ,ట్రాఫిక్ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

# ప్రధాన మంత్రి పర్యటన లో పటిష్ట భద్రత








నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బా గ్చి,

**విశాఖ క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 07 :**ప్రధాన మంత్రి విశాఖ పర్యటనలో నగరంలో రోడ్ షో, బహిరంగ సభ జరుగనున్న నేపథ్యం లో నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బా గ్చి, ఐ.పి.ఎస్. ఆధ్వర్యంలో పటిష్ట భద్రత తో బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగినది ప్రధాన మంత్రి నగర పర్యటన సజావుగా సాగేలా సు మారు 5000 మంది సిబ్బంది మరియు అధికా రులతో ఈ బందో బస్తు చర్యలు చేపట్టడం జరి గినది, సుమారు 32 మంది ఐ.పి.ఎస్ అధికారు లు,18 మంది అడిషనల్ ఎస్.పి లు,60 మంది డి.ఎస్.పి లు ,180 మంది సిఐలు,400 మంది ఎస్. ఐ లు, ఇతర అధికారులు మరియు సి బ్బంది తో ఈ బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుతుంది. నగర సి.పి ఇతర ఉన్నతాధి కారులతో కలిసి గత కొన్ని రోజులుగా పలు సమావేశాలు నిర్వహిస్తూ, ప్రధాన మంత్రి గారికి స్వాగతం పలికే ఐ.ఎన్.ఎస్ డేగ వద్ద స్పాట్ బందోబస్తులను, వి.వి.ఐ.పి ప్రయాణించు మా ర్గాలలో రూట్ బందోబస్తులను, రోడ్ షో జరిగే ప్రాంతాల వద్ద బందోబస్తులను, బహిరంగ సభ నిర్విoచబోవు సభా ప్రాంగణము ఔట్ సైడ్, ఇన్ సైడ్ బందోబస్తులను, డయాస్ వద్ద , వి.వి.ఐ.పి ల పార్కింగ్ ప్రాంతాలను స్వయముగా పలు మార్లు పరిశీలించి, భద్రతా ఏర్పాట్లను పర్యవే క్షించడంతో పాటుగా, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలను జారీ చేయడం జరిగినది. ప్రధా న మంత్రి తో పాటుగా, రాష్ట్ర గవర్నరు, ముఖ్య మంత్రి రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి , పలు కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఇతర వి.వి.ఐ.పి లు,వి.ఐ.పి లు, వివిధ పార్టీల నేతలతో పాటూ పెద్ద ఎత్తున ప్రజలు సదరు సభకు హాజరుకానున్న నేపథ్యం లో ఎక్కడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉన్నతాధికారులతో చర్చించి పలు చర్యలు తీసుకోవడం జరిగినది, సభకు వచ్చే ప్రజలు, ఇతర వి.ఐ.పి లకు, ఉన్నతాధికారులకు తగు ప్రణాళికతో సుమారు 30 పార్కింగ్ ప్రాంతాల ను నిర్దేశించడం జరిగినది. ఇప్పటికే నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధి లోని హెూటల్స్ లో, లాడ్జీలలో,రిసార్టులలో,గెస్ట్ హౌస్ లలో నగర పోలీసుల తనిఖీలు నిర్వహించడం జరిగినది. ఆంధ్ర విశ్వ విద్యాలయం, ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్ నందు సభ జరిగే ప్రాంతం, వి.ఐ.పి పార్కింగ్ ల వద్దా మరియు నగరమంతా స్నిఫర్ డాగ్ స్క్వాడ్లతో, బాంబు స్క్వాడ్లతో పరిశీలీస్తు న్నారు. అన్ని ప్రధాన రహదారులలో ఏ.ఎస్. సి ,ఆర్.ఓ.పి లను నిర్వహిస్తున్నారు. నగరంలో ముఖ్య ప్రాంతాలలో పికెట్స్,గార్డులను ఏర్పాటు చేయడమైనది. నగరంలో పలు ఏ.పి.ఎస్.పి ప్లటూన్లను మొహరించడంతో పాటుగా రిజర్వు గా తగు అధికారులు, సిబ్బందిని ఉంచడం జరి గినది. నగర ప్రజలతో పాటూ, రాష్ట్ర నందలి వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు ఎటువం టి సమస్యలు తలెత్తకుండా ప్రధాన మంత్రి నగ ర పర్యటన విజయవంతముగా నిర్వహించేం దుకు అన్ని శాఖల అధికారులు మరియు సి బ్బందితో సమన్వయం చెందుతూ పటిష్ట భద్ర తా ఏర్పాట్లు చేయడం జరిగినది. విశాఖపట్నం చుట్టుప్రక్కల జిల్లాలతో పాటూ రాష్ట్రము లోని పలు ప్రాంతాల నుండి ప్రజలు రేపు 08వ తేదీన నగరానికి అనేక మార్గాలలో బస్సులు, కార్లు, ఇతర వాహనాలలో వచ్చు అవకాశం ఉన్నందు న నగర ప్రజలు సిటీ ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచు కొని మంగళవారం నగర పోలీసులకు సహకరి స్తూ రద్దీగా ఉండే ప్రాంతాలలో ప్రయాణం చేయ కుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకో వాలని విజ్ఞప్తి చేయడం జరిగినది.

# దేశ ఆర్థిక వ్యవస్థలోప్రాముఖ్యతను సంతరించుకుంటున్న ప్రఖ్యాత నగరం విశాఖపట్నం : జ్యోతుల





**గాజువాక: పెన్ పవర్, జనవరి 07:**ప్రధానమంత్రి సభతో విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా విరాజిల్లుతుందని.రాష్ట్ర పార్టీ పరిశీలకుడు ,సీనియర్ శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూ కితాబునిచ్చారు .

విశాఖ స్టీల్ ప్లాంట్ ను పరిరక్షించి. కార్మికులు మరియు నిర్వాసితుల హక్కులు కాపాడటమే కుటమి ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా పునరుద్ఘాటించారు.జనవరి 8న విశాఖలో జరగబోవు ప్రధానమంత్రి బహిరంగ సభతో. దేశంలోనే మరో ఆర్థిక రాజధానిగా విరాజిల్లుతుందని జగ్గంపేట శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రు అన్నారు. గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి పార్టీల సమన్వయ కమిటీ సమావేశానికి పరిశీలనకు విచ్చేశారు. ప్రతిష్టాత్మకమైన ఈ సభలో రాష్ట్రానికి సంబంధించి అనేక అభివృద్ధి కార్యక్రమాలకి నాంది పలుకుతాయని అన్నారు. విశాఖ రైల్వే జోన్. స్టీల్ ప్లాంట్. అనేక ప్రాజెక్టులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో చంద్రబాబు నాయకత్వంలో పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో ప్రారంభవతాయని అన్నారు. ఈ సంక్షేమ కార్యక్రమాలతో ఆంధ్రప్రదేశ్ దిశా దశ మారిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి మోడీ పర్యటన విజయవంతం చేయడానికి విశాఖ నగరం ప్రజలతోపాటు ఉత్తరాంధ్ర ప్రజల కూడా వచ్చి సంఘీభావం తెలియచేసి చరిత్రలో ఈ సభ మిగిలి పోయేటట్లు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో జనసేన ఇన్చార్జి కోన తాతారావు బిజెపి ఇంచార్జ్ డా.కరణం రెడ్డి నర్సింగరావు జనసేన నాయకులు గడసాల అప్పారావు,గంధం వెంకటరావు జీవీఎంసీ కార్పొరేటర్లు బోండా జగన్. గంధం శ్రీనివాసరావు. పల్లా శ్రీనివాసరావు. రౌతు శ్రీనివాసరావు. మొల్లి ముత్యాల నాయుడు. బిజెపి నాయకులు కృష్ణంరాజు. గూడూరు శంకర్రావు. టిడిపి నాయకులు మాజీ కార్పొరేటర్ ఎండీ రఫీ. విల్లా రామ్మోహన్. గోమాడ వాసు. సింధూర అన్నంతో. తెలుగు మహిళా అధ్యక్షుడు అనంతలక్ష్మి. బీసీ సెల్ తమ్మిన విజయకుమార్. జనసేన 75 ఇంచార్జ్ కోన చిన్న అప్పారావు. 79 వ డించార్జ్ మేడిశెట్టి విజయ్. 73వ డించార్జ్ జనసేన రౌతు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు

# మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన : పల్లా



**గాజువాక: పెన్ పవర్, జనవరి 07:**ఉన్నతి విద్యను అభ్యసించేందుకు కెనడా వెల్లి ఆకస్మికంగా మృతి చెందిన గాజువాక ప్రాంతం చట్టివానిపాలెం ప్రాంతానికి చెందిన పిల్లి ఫణి కుమార్ మృతదేహం సోమవారం రాత్రి విశాఖ చేరుకుంది. మంగళవారం ఫణికుమార్ పార్థివదేహాన్ని స్థానిక శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫణి కుమార్ తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమారుడు మృతదేహాన్ని కెనడా దేశం నుండి భారతదేశానికి తిరిగి రావడానికి విశేష కృషి చేసిన శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావుకి, పార్లమెంట్ సభ్యుడు శ్రీ భరత్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఫణి కుమార్ ను ఆఖరి చూపుని చూసుకుని శోకసంద్రంలో మునిగిన అతని తల్లిదండ్రులను వారి కుటుంబ సభ్యులను పల్లా శ్రీనివాసరావు ఓదార్చి ధైర్యం చెప్పారు. ఏప్పుడు సహాయ సహకారాలు కావాలన్నా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# నేడు విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ మైదానంలో నిర్వహించిన బహిరంగ సభను విజయవంతం చేయండి

**గుమ్మలక్ష్మీపురం జనవరి 07 పెన్ పవర్,**నేడు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఈనెల 8వ తేదీన విశాఖపట్నంలో ఆంధ్ర యూనివర్సిటీ మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని మంగళవారం నాడు క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ప్రభుత్వ విప్ కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరిలి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విభజన హామీ అయిన విశాఖ రైల్వే జోన్ కు సంబంధించిన శంకుస్థాపన, విశాఖ మెట్రో జోన్ కు మరియు అనకాపల్లిలో ఫార్మసిటీ తదితర ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేయుచున్న సందర్భంగా ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశాఖపట్నం వస్తున్నందుకు సమావేశానికి భారీగా బయలుదేరి బహిరంగ సభను విజయవంతం చేయవలసిన బాధ్యత మనందరి



పైన ఉందని అన్నారు. నియోజకవర్గంలో కూటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో బయలుదేరాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ విశాఖ రోడ్ షో కు ఎపి హోంమంత్రి అనితమ్మ ప్రచార రథం సిద్ధం





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 7:**భారత ప్రధాని నరేంద్రమోదీ బుధవారం విశాఖపట్నంలో రోడ్ షో నిర్వహించనున్నారు. ప్రధాని రోడ్ షో కోసం హోంమంత్రి వంగలపూడి అనిత వినియోగిస్తున్న ప్రచార రథం బాగుంటుందని నేతలు నిర్ణయించారు. దీంతో సరికొత్త హంగులతో సర్వాంగ సుందరంగా అనిత వినియోగించిన ప్రచార రథాన్ని ముస్తాబు చేశారు. గత ఎన్నికల్లో మంత్రి అనిత ఎన్నికల ప్రచారంలో ఈ వాహనాన్నే ఉపయోగించి అఖండ మెజారిటీతో గెలుపొంది హోం మంత్రిగా నియమితులయ్యారు.

ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఫోటోలతో అత్యంత ఆకర్షణీయంగా వాహనాన్ని డిజైన్ చేశారు. విశాఖలో నేడు బుధవారం వెంకటాద్రి వంటిల్లు నుంచి ఈ ప్రచార రథం నుంచే మోడీ రోడ్ షో లో ప్రజలకు అభివాదం చేయనున్నారు.

# ప్రముఖ వైద్యుడు కిల్లాడ సత్యన్నారాయణ బిజెపిలో చేరిక

- నర్సీపట్నం రాజకీయాల్లో కీలక పరిణామం

**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 07) :**నర్సీపట్నం రాజకీయాలలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు కిల్లాడ సత్యనారాయణ బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షురాలు సమక్షంలో మంగళవారం ఆయన పార్టీలో చేరారు. నర్సీపట్నం నియోజకవర్గంలో ప్రజలకు చిన్నపిల్లల వైద్యుడిగా సత్యనారాయణ సుపరిచితుడు. చదువుకునే రోజుల నుండి రాజకీయాల్లో ఆయన చురుగ్గా పాల్గొనేవారు. తొలుత తంగేడు రాజులకు వ్యతిరేకంగా రాజకీయాల్లోకి వచ్చిన అయ్యన్నపాత్రుడుకు మద్దతుగా నిలిచారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి, 2009 ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ నుండి దాదాపుగా ఎమ్మెల్యే సీటు వచ్చినట్లే వచ్చి చేజారింది. అయినప్పటికీ రాజకీయాల పట్ల మక్కువతో ఆయా పార్టీల కోసం, అభ్యర్థుల కోసం పనిచేశారు. ఆ తర్వాత రాజకీయ పరిణామాల నేపథ్యంలో మౌనంగా ఉండిపోయారు. తన వద్దకు వచ్చే మిత్రులతో సమకాలీన రాజకీయాలపై చర్చిస్తూనే ఉంటారు. గత కొద్ది రోజులుగా బిజెపి పార్టీ పెద్దల నుండి తమ పార్టీలో చేరాలని ఆహ్వానాలు అందుతూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో తన కుటుంబ సభ్యులు, మిత్రులతో కొద్దిరోజులుగా చర్చలు జరిపారు. భారత ప్రధా భారత ప్రధాని



నరేంద్ర మోడీ విశాఖపట్నం పర్యటన నేపథ్యంలో పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి, అనకాపల్లి బిజెపి ఎంపీ సీఎం రమేష్ సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కిల్లాడ సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గంలో తనకున్న పరిచయాలు నేపథ్యంలో పార్టీని బలోపేతం చేసినందుకు కృషి చేస్తానన్నారు. ఇప్పటికే పార్టీని నడిపిస్తున్న నాయకులతో సమన్వయంతో పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు పరమేశ్వరరావు, విశాఖపట్నం సిటీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, మాజీ ఎమ్మెల్సీ బిజెపి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మాధవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశిరాజు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యదాయకం.

- సేంద్రీయ వ్యవసాయం పై నైపుణ్య శిక్షణ ముగింపు
- ఆత్మ పీ డి ఆశాదేవి.




**చింతపల్లి పెన్ పవర్ జనవరి 7:–** సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పంటలు పండించి మార్కెటింగ్ చేస్తే పట్టణాలలో ఉద్యోగాలు చేసి సంపాదించే వారి కంటే అధిక ఆదాయాన్ని సంపాదించే అవకాశాలు వ్యవసాయ రంగంలో పుష్కలంగా ఉన్నాయని విశాఖపట్నం కు చెందిన ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ ఆశాదేవి అన్నారు. కేంద్ర వ్యవసాయ శాఖ పథకం ఆంధ్ర ప్రదేశ్ మరియు విశాఖపట్నం ఆత్మ సహకారంతో స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో సేంద్రియ వ్యవసాయంపై స్థానిక సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరు రోజుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి విశిష్ట అతిథి గా సంజీవిని స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పి దేవుళ్ళు తో కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో వివిధ అంశాలపై గ్రామీణ యువతకు అవగాహనతో పాటు నైపుణ్య శిక్షణ ఇచ్చారు. ఈ నైపుణ్యంతో తమ గ్రామాలకు వెళ్లిన తర్వాత సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించి వాటిని ఆచరించి మంచి దిగుబడి సాధించే విధంగాను మార్కెటింగ్ సౌలభ్యం ఉందే విధంగా కృషిచేసి ఈ పద్ధతుల ద్వారా ఇతర రైతులకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని పిలుపునిచ్చారు. యువత లోని ఆసక్తిని బట్టి ఇటువంటి మరిన్ని కార్యక్రమాలను ఈ గిరిజన మండలాల్లో నిర్వహించేందుకు ఆత్మ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. చదువుకున్న గ్రామీణ యువత ఉద్యోగాల కోసం నిరీక్షించి కాలాన్ని వృధా చేయకుండా తమ తమ గ్రామాల్లోనే దేశీ విత్తనాలను వినియోగించి సేంద్రియం, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలు పండించి మార్కెటింగ్ చేసుకోవడం ద్వారా పట్టణాల్లో ఉద్యోగం చేస్తున్న వారి కంటే అధిక ఆదాయాన్ని పొందవచ్చునని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆరు రోజులు పాటు పాల్గొన్న అతిథులు, శిక్షకులకు ఈ సందర్భంగా ధ్రువీకరణ పత్రాలు (సర్టిఫికెట్లు) ప్రధానం చేశారు. ఆర్ వి నగర్ కాఫీ పరిశోధన స్థానానికి చెందిన సాయిల్ సైన్స్ విభాగ శాస్త్రవేత్త డాక్టర్ రాజీవ్ పాటి సేంద్రీయ పద్ధతిలలో కాఫీ తోటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ కే బయ్యప్ప రెడ్డి, సందీప్ నాయక్, డాక్టర్ వెంకటేష్ బాబు, జోగారావు, ఉద్యానవన పరిశోధన స్థానం అధిపతి చెట్టి బిందు, పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది, గ్రామీణ యువత పాల్గొన్నారు.

# ఆర్సిలార్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్ వద్దు-ఆర్సిలార్ పర్యావరణానికి ప్రమాద

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 7:** ఆర్సిలార్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్ వేంపాడు ట్రోల్ గేట్ నుంచి రాజయ్యపేట ప్రాంతంలో పెట్టడం పర్యావరణానికి ప్రమాదకరం. నక్కపల్లి ప్రాంతానికి అత్యంత పర్యావరణ ప్రమాదకరమని 2000 సం?రంలోనే నిపుణుల కమిటీ నిర్ధారించింది. టిడిపి, బిజెపి సంకీర్ణ ప్రభుత్వం ఆర్సిలాల్ స్టీల్‌ప్లాంట్ పెట్టడాన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేస్తుందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు తెలిపారు.

జగదాంబ సెంటర్‌లో ఉన్న నండూరి ప్రసాదరావు భవన్‌లో సోమవారం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి. కుమార్‌తో కలిసి విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ విశాఖ స్టీల్ నాణ్యతలో నెం.1గా వుంది. దక్షిణ భారతదేశంలో విశాఖ స్టీల్ అమ్మకాలు అగ్రభాగంలో వుంది.విశాఖ స్టీల్ అమ్మకాలను దెబ్బకొట్టడానికే మిట్టల్ స్టీల్ నక్కపల్లి రానుంది.విశాఖ స్టీల్ అమ్మకాలను దెబ్బతీసి విశాఖ స్టీల్‌ను ఆర్సిలాల్ మిట్టటల్‌కు అప్పగించాలని రాష్ట్ర కేంద్ర బిజెపి ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయి. విశాఖ'చెన్నై పెట్రోలియం, పెట్రోకారిడార్ ఏర్పాటు చేయాలని 2000సం?రంలో పబ్లిక్ హీరింగ్ జరిగింది.నక్కపల్లి పోర్టుపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీ నక్కపల్లి పోర్టును తిరస్కరించింది. అప్పుడు "అంబానీరిలయన్స్" కోసం, ఇప్పుడు ఆర్సిలాల్ మిట్టల్ కోసం రాష్ట్ర ప్రభుత్వం నిసిగ్గుగా ప్రయత్నిస్తున్నది. కేంద్ర ప్రభుత్వంపై వారికోసం వత్తిడి చేస్తున్నది. గత 4 సం?రాల్లో దక్షిణ కొరియా "పోస్కోకు" విశాఖ స్టీల్‌ను కట్టబెట్టాలని ప్రయత్నించి విఫలమైంది. 2024లో నూరు శాతం అమ్మాలని నోటిఫికేషన్ ఇచ్చి నేటికీ 1% వాటాలు కూడా అమ్మలేకపోయింది. "ఆర్సిలాల్ మిట్టల్" ప్రయోగం కూడా తప్పక విఫలం అవుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నాం. మోడీకి 8 వ తేది బుధవారం నిరసన తెలపాలని ప్రజానీకానికి కోరుతున్నాము.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లోని క్వాలిటీ కంట్రోల్ విభాగాన్ని మూసి వేసి అందులో పనిచేస్తున్న 150 మంది కాంట్రాక్టు డిప్లొమో కార్మికులను తొలగించడం ఇందులో భాగమే. విశాఖ స్టీల్ 30సం?రాల నుండి స్వంత గనులు లేకుండా నడుస్తున్నది. ప్రతి సం?రం ఇనుపఖనిజం కోసం ఇతర స్టీల్‌ప్లాంట్‌ల కంటే అదనంగా సం?రానికి రూ? 3వేల కోట్లు ఖర్చు పెట్టవలసివస్తున్నది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు స్వంతగనులు కోసం కేంద్రంపై వత్తిడి చేస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు వాగ్ధానం చేసారు. కాని ఎన్నికలనంతరం ఆర్సిలాల్ మిట్టల్‌కు స్వంతగనులు, పర్యావరణ అనుమతుల కోసం నేడు ప్రాకులాడు తున్నారు.




రాష్ట్ర విభజన చట్ట ప్రకారం కడపలో స్టీల్‌ప్లాంట్ పెట్టాలి. ఇప్పటికీ మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి 2సార్లు, చంద్రబాబునాయుడు 2సార్లు కడప స్టీల్‌ప్లాంట్‌కు శిలాఫలకాలు వేసారు. కానీ పనులు ప్రారంభించలేదు. ఆర్సిలాల్ మిట్టల్‌తో చంద్రబాబు నాయుడు కడపలో ఎందుకు స్టీల్‌ప్లాంట్ పెట్టించలేదు.? కడప ప్రక్కనే భళ్లారి ఇనుప ఖనిజం వున్నా భళ్లారి వదిలి విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రక్కనే మిట్టల్‌తో ప్రైవేటు స్టీల్‌ప్లాంట్ ఎందుకు పెట్టిస్తున్నారో చంద్రబాబు సమాధానం చెప్పాలి. విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై ఏ మాత్రం చిత్తశుద్ధి వున్నా ప్రకాశం జిల్లాలోని కొంజేడు, మర్లపాడు ప్రాంతాల్లోని ఇనుప ఖనిజం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు వెంటనే కేటాయించాలని సిఐటియు డిమాండ్ చేస్తోన్నది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు స్వంత గనులు కోసం రాష్ట్ర ప్రభుత్వం రప్పించలేకపోతే ఉత్తరాంధ్రకు ద్రోహం చేయడమే.


# డిజిటల్ అరెస్టు లఘు చిత్రం ఆవిష్కరణ



● విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్




**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 07 :**డిజిటల్ అరెస్టు పట్ల ప్రజలను జాగృతం చేసి, వారిలో అవగాహన కల్పించేందుకు ఆర్టిఫిషి యల్ ఇంటిలిజెన్సు టూల్స్ వినియోగించి ప్రత్యే కంగా రూపొందించిన లఘు చిత్రంను జిల్లాఎస్పీ వకుల్ జిందల్ జనవరి 7న పోలీసు కార్యాల యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ –డిజిటల్ అరెస్టు పేరుతో సైబరు మోసగాళ్ళు కాల్స్, లిం క్స్ మరియు వీడియో కాల్స్ తో ప్రజలకు ఉచ్చు వేస్తూ, వారిని భయపెట్టి, వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. సైబరు నేరగాళ్ళు ముందుగా ఫోను చేసి వ్యక్తిగత సమాచారం, చిరునామా, ఆధార్ నంబరు, ఫోను నంబరు వంటి వివరాలను తెలిపి, దూర ప్రాంతాల్లో ఉన్న తమ బంధువులు లేదా పిల్లలు పోలీసు కేసులో ఇరుక్కున్నారని లేదా కొరియర్ చేసిన ప్యాకిం గులో మాదక ద్రవ్యాలను విదేశాలకు పంపుతు న్నట్లుగా నిర్ధారణ అయ్యిందని లేదా ఫేక్ పా స్పోర్టులు, బంగారం బిస్కెట్లు ఉన్నాయని, మనీ ల్యాండరింగుకు పాల్పడుతున్నట్లుగా గుర్తించి నట్లు, కేసు కూడా నమోదు చేసినట్లు, విచారణ నిమిత్తం తాము సూచించిన ప్రాంతానికి దర్యా ప్తు నిమిత్తం రావాల్సి ఉంటుందన్న సమాచారం అందించి భయభ్రాంతులకు గురి చేస్తారన్నారు. అంతేకాకుండా, సదరు మోసగాళ్ళు ఈ కేసు దర్యాప్తు చేస్తున్న సిబిఐ లేదా టాస్క్ ఫోర్స్ లేదా పోలీసు అధికారులతో మాట్లాడాలని తెలిపి, వేరే వ్యక్తులకు ఫోను కనెక్ట్ చేస్తారన్నా రు. తదుపరి సైబరు మోసగాళ్ళు తమను ఒక పోలీసు అధికారిగా లేదా సిబిఐ అధికారిగా లేదా ఒక ప్రత్యేక దర్యాప్తు సంస్థకు చెందిన వ్యక్తిగా పరిచయం చేసుకొంటూ, తన గుర్తింపు కార్డుగా నకిలీ ఐడి కార్డును చూపుతారన్నారు. నమోదైన కేసులో దర్యాప్తు నిమిత్తం తమ వద్ద కు రావాల్సి ఉంటుందని భయపెడతార న్నారు. తాము రాలేని పరిస్థితుల్లో ఉన్నామని చెబితే, ఆన్లైనులో కూడా దర్యాప్తుకు హాజరుకావచ్చు నని, తమకు ఒక లింకు పంపుతున్నామని, వా టిపై క్లిక్ చేసి, స్కైప్లో దర్యాప్తుకు హాజర వ్వాలని
సూచిస్తారన్నారు. సైబరు మోసగాళ్ళ పంపిన లింకును క్లిక్ చేస్తే, తమ బ్యాంకు సేవింగు ఖాతా ల్లోని నగదు చోరీకి గురవుతుందన్నారు. కొన్ని సార్లు తమతో మాట్లాడిన వివరాలను ఎవ్వరికీ తెలపకుండా గోప్యంగా వుంచాలని, తమపై నమోదైన కేసులో సహాయం చేస్తామని, చర్య లు నిలిపేస్తామని నమ్మించి, తాము సూచించిన బ్యాంకు ఖాతాకు భారీగా నగదు పంపాలని కో రుతారన్నారు. తమ బ్యాంకు ఖాతాను రిజర్వు బ్యాంకు సహకారంతో పరిశీలించాల్సి ఉందని, వివరాలు సేకరించి, ఖాతాలో డబ్బును కాజేస్తా రన్నారన్నారు. ఫోన్లో వాట్సాప్, స్కైప్ వంటి యాప్ల ద్వారా వీడియోకాల్స్ చేసి సి.బి.ఐ, కస్ట మ్స్ మరియు పోలీసు అధికారిగా నమ్మించి, నకిలీ పత్రాలతో బెదిరించి, జైలు పేరు చెప్పి ప్రజ ల్ని భయపెట్టి అందినంత సొమ్మును తమ ఖా తాలకు జమ చేసుకుంటారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఇటువంటి సైబరు మోసగా ళ్ళ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. దర్యాప్తులో డిజిటల్ అరెస్టు అన్నదే లేదన్నారు. ఈ తరహా కాల్స్ ఎవ రికైనా వస్తే అప్రమత్తంగా వ్యవహరించాలని, స్థానిక పోలీసు స్టేషను లేదా 1930కు లేదా సైబ ర్ క్రైమ్ డాట్.జివో వి ఇన్ ఫిర్యాదు చేయాల న్నారు. ప్రజలకు డిజిటల్ అరెస్టు పట్ల అవగా హన కల్పించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటిలి జెన్సు టూల్స్ ను వినియోగించి ఏనిమేషనుతో పాత్రలను సృష్టించి, షార్టు ఫిల్మ్ ను రూపొందిం చి, సోషల్ మీడియా ప్లాట్ఫార్మ్ ద్వారా ప్రజలకు చేరువ చేయనున్నామని జిల్లా ఎస్పీ అన్నారు.
షార్టు ఫిల్మ్ ను రూపొందించుటలో క్రియాశీలకం గా పని చేసిన సోషల్ మీడియా సెల్ కానిస్టేబు లు బి.రాంబాబును జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించి, ప్రశంసా పత్రంను ప్రధానం చేసా రు.
ఈ షార్టు ఫిల్మ్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్పీ సిఐ ఎ.వి.లీలారావు, కానిస్టేబులు బి.రాంబాబు పాల్గొన్నారు.




# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపివేస్తు ప్రధాని ప్రకటన చేయాలి




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 7:**భారత్ ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం విశాఖ లో జరిగే సభలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని నిలిపివేస్తున్నామని స్టీల్ ప్లాంట్ కు సొంత ఘనులు కేటాయిస్తున్నామని ప్రకటన చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్కే ఎస్ వి కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం జీవీఎంసీ పదో వార్డు ఆరిలోవ బిఎన్ఆర్ నగర్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ చేయరాదని ప్లాంట్ కోసం సొంత గనులు కేటాయించాలని పూర్తి సామర్థ్యంతో నడపాలని బకాయి పడ్డ కార్మికుల జీతాలు చెల్లించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం నూటికి నూరు శాతం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేసేందుకు పూనుకొందన్నారనీ గత నాలుగు సంవత్సరాలుగా కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున పోరాడుతున్న ఫలితంగా స్టీల్ ప్లాంట్ లో ఒక్క శాతం కూడా వాటాలను అమ్మకుండా నిలువరించగలిగామన్నారు. 32 మంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్నటువంటి స్టీల్ ప్లాంట్ ను పోరాటాలతోటే తిరిగి నిలబెట్టుకుంటామని తెలియజేశారు. దేశంలో సొంత గనులు లేని ఏకైక పరిశ్రమ విశాఖ స్టీల్ ప్లాంట్ మాత్రమే అన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేంద్ర ప్రభుత్వం కేటాయించినట్లయితే దేశంలో అన్ని స్టీల్ ప్లాంట్ల కంటే అతి తక్కువ ధరకే ఉత్పత్తి చేయవచ్చన్నారు. నరేంద్ర మోడీ గారు తెలంగాణ వెళ్లి అక్కడ ఉన్నటువంటి సింగరేణి పరిశ్రమను ప్రైవేటుపరం చేయబోమని ప్రకటించారని మరి విశాఖ వచ్చి స్టీల్ ప్లాంట్ ను కూడా ప్రైవేటీకరణ చేయడం లేదని ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఢిల్లీ వెళ్లి ఆర్సెలర్ మిట్టల్ ప్రైవేట్ స్టీల్ ఫ్యాక్టరీ కి కనులు కేటాయించాలని కోరడం సిగ్గుచేటు అన్నారు. ఏనాడు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించండి అని చంద్రబాబునాయుడు గారు అడగలేదన్నారు. విశాఖ ఉక్కును మూసివేసి ప్రైవేటు పరిశ్రమ అయినా ఆర్సిల్లార్ మిట్టల్ కంపెనీని ప్రారంభించటం ఎంతవరకు సమంజసమన్నారు. కూటమి ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి తీసుకువచ్చి స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వానికి తెలుగు ప్రజల మీద, ఆంధ్ర రాష్ట్రం మీద యామాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే స్టీల్ ప్రైవేటీకరణ నిలిపివేస్తున్నట్టు ప్రకటించాలన్నారు. లేకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి నరేంద్ర కుమార్ స్థానికులు పాల్గొన్నారు.

## సి.పి ఎం ఆధ్వర్యంలో నల్లరిబ్బన్లు కట్టుకొని జలదీక్ష



**స్టాప్ రిపోర్టర్, వన్ పవర్, విశాఖపట్నం జనవరి 07.** :నిర్వాసితులకు న్యాయం చెయ్యకుండా బల్క్ డ్రగ్స్ ప్యాక్టరిలకు మోడీ చేత కూటమి ప్రభు త్వం శంకుస్థాపన చేయించాడాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాజయ్యపేట సము ద్రం తీరములో నల్ల రిబ్బన్లు కట్టుకొని మత్యకా రులు జలదీక్ష చేపట్టారు.సి.పి.ఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం. సత్యనారాయణ,ఎం.రాజేష్ మా ట్లాడుతూ నిర్వాసితులకు అన్యాయం చేస్తూ, చట్టాలను ఉల్లంగించి అధికారులు, కూటమి ప్రభుత్వం జనవరి 8న మోడీ చేత వర్చువ ల్ గా శంకుస్థాపన చేయించడం దారుణమని అన్నారు. విదేశాలలో నిషేదించిన ప్రమాదకరమై న బల్క్ డ్రగ్స్ కంపినీలు రాజయ్యపేట ప్రాంత ములో ఏర్పాటు చేసి మత్యకారులు యొక్క జీవోనాపదిని దెబ్బతీస్తున్నారని అన్నారు. వెంటనే ఇప్పటికైనా అధికారులు స్పందించి బల్క్ డ్రగ్స్ కంపినీలు కు శంకుస్థాపన ఆపాల ని,2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసి తులకు, వృత్తిదారులకు,దళితులకు కూలీలకు ప్యాకేజి 25 లక్షలు చెల్లించాలని తెలిపారు.
నిర్వాసితులను అన్యాయం చేస్తే అందరని ఐక్యం చేసి పోరాడుతామని అన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ స భ్యులు మైలపల్లి మహేష్, జాను, కోడా కాశీ రావు, నూకరాజు, కోడా కొండమ్మ,బొంది చిన్నతల్లి, గోసల రమణమ్మ, గోసల మణికొండ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం

ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 7:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఈఓపిఆర్డి పాపారావుతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్ష కార్యక్రమంలో హౌస్ ఓల్డ్ జియో ట్యాగింగ్ చేయాలని, కమ్యూనిటీ ఆప్ ఎసెట్స్ సర్వే నిర్వహించాలని, అసంఘటిత కార్మికులకు ఈ శ్రమ్ నమోదు చేయించుకోవాలని అవగాహన కల్పించాలని, వెల్ఫర్ అసిస్టెంట్లు స్కూల్లలో శానిటేషన్, మరుగుదొడ్ల పరిశుభ్రతను చేయించాలని, వాటిని పరిశీలించాలని ఫోటోలు అప్లోడ్ చేయాలని సూచించారు. అలాగే స్టాప్ అటెండెన్స్ సక్రమంగా ఉండేలా చూడాలని వివరించారు.

## పేసా కమిటీలో నూతనంగా ఎన్నికైన యువతకు కమిటీ సభ్యులకు అభినందనలు

జీకే వీధి పేసా ఉపాధ్యక్షుడు గొర్లె వీర వెంకట్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 7:** రాజ్యాంగబద్ధంగా గూడెం కొత్త వీధి మండలంలో పేసా గ్రామ కమిటీ సభ్యులుగా ఎన్నికైనటువంటి పైసా ఉపాధ్యక్షులు, కార్యదర్శులకు అభినందనలు తెలియజేస్తున్నామని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, గూడెం కొత్త వీధి పేసా ఉపాధ్యక్షుడు గొర్లె వీర వెంకట్ తెలిపారు. పంచాయతీరాజ్ ఎక్స్టెన్షన్ షెడ్యూల్ ఏరియా అనే ఈ చట్టం చాలా బలమైనది అని, అలాగే చాలా బాధ్యతతో కూడుకున్నది అని, మండలంలో ఈ చట్టం కొరకు తెలిసిన అవగాహన కలిగిన కొంతమంది ఉత్సాహవంతులైన యువకులు ఎందుకయ్యారు అని, అలాగే తెలుసుకోవాలని ఉత్సాహంతో కూడా మరి కొంతమంది యువత ముందుకొచ్చి ఎన్నిక కాబడ్డారు అన్నారు. కాబట్టి ముఖ్యంగా యువత ఆయా గ్రామాలలో ఉన్న సమస్యలు, అలాగే ప్రజల అవసరాలు గుర్తించి, బాధ్యతతో నిజాయితీతో కేవలం మన ప్రజల కోసం మాత్రమే పాటుపడాలని, అనవసరమైన వాళ్ళ సలహాలు సూచనలకు తలవంచకుండా లొంగకుండా పనిచేయాలని అన్నారు. యువతను తప్పుడు మార్గంలో నడిపించేందుకు తప్పుడు సలహాలు కూడా ఇచ్చే వ్యక్తులు ఉంటారు. అటువంటి వాటిని పసిగట్టుకొని ప్రజల భవిష్యత్తు ముఖ్యమని భావించి నీతి నిజాయితీగా పనిచేయాలని, భవిష్యత్తులో అనేక రంగాలలో మనమందరం ఇంకా ఉత్సాహంగా పాల్గొనాలని మన మండల అభివృద్ధి కొరకు అందరం కలిసి పాటుపడాలని మండలంలో గెలుపొందిన పేసా గ్రామసభ ఉపాధ్యక్షులు కార్యదర్శులను కోరుతున్నామని అన్నారు. మండలంలో గెలుపొందిన పేసా కమిటీ యువతకు నా అభినందనలు తెలియజేస్తున్నానని తెలిపారు.

# తుఫాన్ బాధిత గ్రామాలలో పాఠశాలను సందర్శించిన ఆచార్య దేవుళ్ళు





### విద్యార్థులకు దుప్పట్లు, పెన్నులు పుస్తకాలు అట్టలు పంపిణీ

### ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో పర్యటన

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 7**: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో 2024 సంవత్సరంలో గాలికొండ, దారకొండ, గుమ్మిరేవుల, దుప్పుల వాడ పంచాయతీలలో తుఫాన్ కారణంగా కొండచరియాలు విరిగిపడి వరద బీభత్సం సృష్టించింది. 2024 సంవత్సరంలో తుఫాన్ కారణంగా తీవ్రంగా నష్టపోయిన అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో గల పాఠశాలలు అయినా చట్రాపల్లి, మాదిగమల్లు నిమ్మచెట్టు వీధి, మరియు దారకొండ గ్రామాలకు చెందిన పాఠశాలలను ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(256) రాష్ట్ర నాయకత్వ బృందం పాఠశాలలలో గల మౌలిక వసతులను పరిశీలించటం జరిగింది.విద్యార్థుల యొక్క స్థితిగతులను తెలుసుకొని, మరియు తుఫాన్ బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించటం జరిగింది. తధాంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయులు ఒక దుప్పటి, జంబుఖానా, అట్ట, పెన్నులతో పాటు కూడిన కిట్టును తయారు చేసి ప్రతి విద్యార్థికి పంపిణీ చేశారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో వరద బాధిత ప్రాంతాలలో పర్యటించి, ఆర్థిక సహాయం, పాఠశాలలను సందర్శించి విద్యార్థినీ విద్యార్థులకు కిట్లను పంపిణీ చేయడంతో పలువురు ఉపాధ్యాయులను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఏపీటీఎఫ్ రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి కోటను శ్రీనివాసులు, అల్లూరి సీతారామరాజు జిల్లా ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.ధనుంజయ్. ఏపీటీఎఫ్ గూడెం కొత్త వీధి మండల అధ్యక్షులు కిట్లంగి పెద్దబ్బాయి, ప్రధాన కార్యదర్శి ఎన్ ధారబాబు. గౌరవ అధ్యక్షులు ముక్కలి కామేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్ ఆర్ వెంకటేశ్వర్లు, కార్యవర్గం సభ్యులు కిట్లంగి చిరంజీవి,పొత్తురు బాలయ్య,పొడుగు సత్యనారాయణ, జోరంగి సురేష్ బాబు, గెమ్మెలి కామేశ్వరరావు, సాగిన లక్ష్మణరావు, చల్లంగి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.






## పోలీసు కానిస్టేబులు ఉద్యోగాల నియామక ప్రక్రియ

● విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,











**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 07 :**స్టైఫెండరీ పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియా మకాలకు ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధిం చిన అభ్యర్థులకు పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షల ప్రక్రియ కొనసాగుతున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జనవరి 7న తెలిపారు.జనవరి 7న నిర్వహించిన 7వ రోజు పి.ఎం.టి. మరియ పి.ఈ.టి. పరీక్షలకు 600 మంది పురుష అభ్య ర్థులు హాజరుకావాల్సి ఉండగా, 351 అభ్యర్థు లు మాత్రమే పి.ఎం.టి./పి.ఈ.టి. పరీక్షలకు హాజరయ్యారన్నారు. నియామకాలప్రక్రియ వే కువ జామున 5గంటల నుండే ప్రారంభం కావ డం, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడంతో, పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలు సకా లంలో పూర్తయ్యాయన్నారు. పోలీసు నియామ కాల ప్రక్రియను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అద నపు ఎస్పీ పి. సౌమ్యలత స్వయంగా పర్యవేక్షిం చారు.అభ్యర్థులకు ముందుగా హాల్ టిక్కెట్స్ ను పరిశీలించి, పోలీసు పరేడ్ గ్రౌండులోకి అనుమతించారు. అనంతరం, అభ్యర్థుల విద్యార్హతలు, రిజర్వేషన్లు, వయస్సు నిర్ధారించే ధృవపత్రాలను పరిశీలించి, అన్ని సర్టిఫికేట్స్ సక్రమంగా ఉన్న అభ్యర్థులకు మాత్రమే బయో మెట్రిక్ తీసుకొని, పి.ఎం.టి. పరీక్షలకు అనుమ తించామన్నారు. ఆధునిక సాంకేతిక నైపుణ్యం కలిగిన డిజిటల్ ఇక్విప్మెంట్స్ వినియోగించి, అభ్యర్థుల ఎత్తు, ఛాతీ కొలతలను నిర్ధారించి, అర్హత సాధించిన అభ్యర్థులక పి.ఈ.టి. పరీక్ష లను అనుమతించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

ఈ నియామక ప్రక్రియలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిఎస్పీలు ఎం.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు,యూనివర్స్, ఎం.వీరకుమార్, ఎస్.బాపూజీ, టి.ఎన్.శ్రీనివాసరావు, కే.థామస్ రెడ్డి, ఎఓ పి. శ్రీనివాసరావు, పలువురు సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పిఈటిలు మరియు ఇతర పోలీసు అధికారులు, పోలీసు కార్యాలయ ఉద్యోగులు పాల్గొని, ఎంపిక ప్రక్రి య సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహిం చారు.

# గిరిజన ప్రాంతంలో విద్యుత్ స్మార్ట్ మీటర్లు పెట్టొద్దు...






**పాత విధానాన్ని కొనసాగించాలి.**

**అల్లూరి జిల్లా సిఐటియు అధ్యక్షుడు చిన్నయ్య పడాల్.**

**చింతపల్లిపెన్ పవర్ జనవరి 7:** విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ స్మార్ట్ మీటర్లు పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం తప్ప మేలు చేసే విధానం కాదని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు 200 విద్యుత్ యూనిట్లు ఉచితంగా ఇస్తామని మాయమాటలు చెప్పి నేడు విద్యుత్ శాఖ కొత్త విధానం ఏర్పాటు చేసి స్మార్ట్ మీటర్ల పేరుతో కొత్త సిక్కులు అవలంబిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ప్రజాభిప్రాయాన్ని సేకరణ ఆన్లైన్లో సమావేశం నిర్వహించి తూతు మంత్రంగా ప్రజలకు మాయమాటలు చెప్పి కొత్త విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం కంకణం కట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి విధానాన్ని విరమించుకొని పాత విధానాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.కొత్త విధానాన్ని రద్దు చేయాలని గత నెల 27న విద్యుత్ శాఖ నియంత్రణ మండలి కి ఏడు అంశాలపై లేక పంపించడం జరిగిందన్నారు. విద్యుత్ శాఖకు పంపిన లేఖకు నేటికి స్పందించకపోవడం ఆ శాఖకు తగదన్నారు. 2025 26 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్తు బిల్లులలో డిస్కౌంట్లు ఇవ్వాలని, విద్యుత్ చార్జులు గిరిజనులకు ఇబ్బందులు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.టారీఫ్ విధానాన్ని అమలు చేయడం, అధిక విద్యుత్ చార్జీలు వసూలుకు పారదర్శక లేకపోవడం ప్రీపెయిడ్ విధానాన్ని కలిగి ఉండడం తదితర

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తున్నామన్నారు.ఏడువిధాలుగా అవినీతితో ఒప్పందలు చేసుకోవడం అధిక ధరాలకు విక్రయించడం వంటి వాటికి తాము వ్యతిరేకమని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల విధానంపై వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# గూడెం పాతవీధిలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి7:**అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం జీకే వీధి పంచాయతీ గూడెం పాతవీధి గ్రామంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని%తీ% ఉద్దేశించి ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది కార్యక్రమాలు.ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న వాళ్లకి మొదటి బహుమతిగా 3000 రూపాయలు, రెండవ బహుమతిగా 2000 రూపాయలు,మూడో బహుమతిగా 1000 రూపాయలు శ్రీ దాన ధర్మచారిటబుల్ ట్రస్ట్ వారి ఆర్థిక సహాయంతో అందించారు.అలాగే గ్రామంలో ఉన్నటువంటి వృద్ధులకు (మహిళాలు) సుమారు 25 మందికి చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది.అలాగే జీకే వీధి మండలంలో దేవి దేవతల ఆలయాలకు సేవా కార్యకర్తలకు అర్చకులు యొక్క యూనిఫామ్ మరియు చీరలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిడి ప్రసాద్ ధార్మిక సంస్థల సేవ ప్రతినిధి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మరియు కంకిపాటి గిరిబాబు (దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సన్నమయ్య కర్త)జీకే వీధి మండలం అలాగే మచ్చల మంగతల్లి బిజెపి మండల కన్వీనర్ కొయ్యూరు మండలం నుండి పాల్గొన్నారు.కార్యక్రమం నిర్వహణ ఆదివాసి అర్చక సంఘ అధ్యక్షులు కొర్ర బలరాం అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిపించడం అయినది.సడ్డ వెంకట్,గబులంగి చిన్నబాయ్, జర్త రాజుబాబు,గణపతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఏడవ రోజు కొనసాగుతున్న కానిస్టేబుల్



● అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు





**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 07.** :7 వ రోజు 254 మంది పురుష అభ్యర్థులు దేహ దారుఢ్య పరీక్షలకు హాజరవగా 194 మంది అభ్యర్థులు తదుపరి వ్రాత పరీక్షకు అర్హత సాధించారు, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆంధ్రప్ర దేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి విశాఖపట్నం సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు విశాఖపట్నం లో కైలాసగిరి వద్ద గల అనకాపల్లి జిల్లా డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ మైదానం 7 వ రోజు దేహదా రుఢ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. జనవరి 7 న నిర్వహించిన 7వ రోజు పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలకు 254 పురుష అభ్యర్థులు పి.ఎం.టి./పి.ఈ.టి. పరీక్షలకు హాజరయ్యారు.తదుపరి (మెయిన్ వ్రాత పరీ క్షకు ) పరీక్షకు 194 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.అభ్యర్థులకు మొదటగా సర్టిఫికెట్స్ పరిశీలించారు. ఆతర్వాత.బయో మెట్రిక్ తీసుకున్నారు.తదనంతరం పి.ఎం.టి./పి.ఈ. టి. పరీక్షలు నిర్వహించారు.పోలీసు నియామ కాల ప్రక్రియను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పర్యవేక్షించారు

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎల్.మోహా న్ రావు , అనకాపల్లి సబ్ డివిజనల్ డిఎస్పి ఎం. శ్రావణి ,ఎఆర్ డిఎస్పీ పి.నాగేశ్వర రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ టి.లక్ష్మీ ,సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ టి.కళ్యాణి , ఆర్.ఐ.లు ఎల్. మన్మధరావు, బి.రామకృష్ణారావు, ఐటి కోర్ ఎస్సై బి. సురేష్ బాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జిల్లా పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**-అధికారులకు కలెక్టర్ ఆదేశం**

**కాకినాడ.పెన్ పవర్ జనవరి 7 :**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ జనవరి 10న జిల్లాలో పర్యటించనున్నందున అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటనకు చేపట్టవలసిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనవరి 10న పిఠాపురం నియోజక వర్గంలో పర్యటిస్తారని ఆయన తెలిపారు. జనవరి 10వ తేదీన ఉదయం 10 గంటల పిఠాపురం చేరుకుని, కుమారపురంలో మినీ గోకులం ప్రారంభిస్తారని, అక్కడి నుంచి పిఠాపురం గవర్నమెంట్ మున్సిపల్ హై స్కూల్ లో జరిగే సభా కార్యక్రమానికి హాజరవుతారని అక్కడ ఏర్పాటుచేసిన స్టాల్స్ ను పరిశీలించి, రథాల పేట లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని, అనంతరం సభా కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు అవసరమైన ప్రణాళిక, ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. జనవరి 10న ఉప ముఖ్యమంత్రి సభలో పాల్గొంటారని, సభా ప్రాంగణం అంతా గ్రామీణ ప్రాంతాన్ని తలపించే విధంగా సంక్రాంతి శోభ ఉట్టిపడే విధంగా ఏర్పాట్లు చేయాలని




సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. సభా ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు త్రాగునీరు, అంబులెన్సులు తదితర ఏర్పాట్లను చేపట్టాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఈ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఆర్వో జె.వెంకట్రావు, డీపీవో వి. రవికుమార్, డ్వామా పీడీ ఎ.వెంకట లక్ష్మి, జడ్పి సీఈవో వివివిఎస్ లక్ష్మణ రావు, డిఎంహెచ్ఓ డా.జె.నరశింహనాయక్, పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్ . సూర్యప్రకాష్ రావు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్ విజయకుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మార్పును తీసుకు రాగలిగే వృత్తి ఉపాధ్యాయ వృత్తి

- జిల్లా కలెక్టర్ షాన్ మోహన్



**కాకినాడ. పెన్ పవర్ జనవరి 7 :** సమాజంలో మార్పును తీసుకురాగలిగే కొద్ది వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి మొదటి స్థానంలో నిలుస్తుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు.
కాకినాడ పీ.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జనవరి 5 నుంచి 8 జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవ 17వ విద్యా వైజ్ఞానిక మహా సభ మూడవ రోజు మంగళవారం శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు,బొర్రా గోపి మూర్తిలతో కలిసి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన ఉపాధ్యాయ విద్యా వేత్తలకు,మేధావులకు శుభాకాంక్షలు తెలియజేశారు. 1974లో ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవ వేడుకలు కాకినాడలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమాజాన్ని ప్రభావితం చేసే వ్యక్తుల్లో ఉపాధ్యాయులు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటారని నేను గట్టిగా నమ్ముతాని అన్నారు. స్వయంగా నా తల్లిదండ్రులు ఇద్దరూ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నావారేనని తమ ఇంట్లో పెళ్లిళ్లు ఇతర శుభ కార్యక్రమాలు ఇంకేం జరిగినా టీచర్లకు ఆహ్వాన పత్రికలు అందించిన తర్వాతే మిగిలిన వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా చిన్ననాటి నుంచి ఉపాధ్యాయుల సాధక బాధకాలు అన్ని స్వయంగా పరిశీలించానన్నారు. నోబెల్ పొజిషన్ లో ఉన్న ఉపాధ్యాయులంతా ప్రతిరోజు ఒక మంచి సానుకూల దృక్పథంతో ముందడుగు వేయడం ద్వారా మరింత మందిని ప్రభావితం చేయడంతో పాటు ఈ సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్, ఎస్ఐఎఫ్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆత్రే ఇతర ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాడితేనే అభివృద్ధి

ఐద్వా జాతీయ కార్యదర్శి మరియం దావలె



**కాకినాడ. పెన్ పవర్ జనవరి 7 :** అవరోధాలు ఎదుర్కొంటూ హక్కుల కోసం పోరాడితేనే పురోగతి సాధించగలమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం( ఐద్వా) జాతీయ కార్యదర్శి మరియం దావలె పేర్కొన్నారు. స్థానిక ఐడియల్ కళాశాలలో మహిళల పురోగతి – సవాళ్ళు అంశంపై ఐద్వా రాష్ట్ర నాయకురాలు సిహెచ్ రమణి ఆధ్వర్యంలో సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐద్వా జాతీయ కార్యదర్శి మిరియం దావలె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల పురోగతి కి అనేక సవాళ్లు ఎదుర్కోవలసి ఉందన్నారు. భారత దేశంలో 10 శాతం మాత్రమే సంపన్నులు ఉన్నారని మిగిలిన శాతం మహిళలు ఎన్నికల హామీలో నాయకులు ఇచ్చే సొమ్ము కోసం ఆలోచిస్తున్నారే తప్పా ఆ సొమ్ము తిరిగి పన్నుల, అధిక ధరలు రూపంలో వసూలు చేస్తున్నారని ఆలోచించడం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాల సొమ్ము నాయకుల జేబు నుంచి ఇవ్వడం లేదని మనం కట్టే పన్నుల నుండే ఇస్తున్నారన్నారు. ఓటుకు రూపాయులు ఇచ్చి, తర్వాత ధరలు పెంచి మనపై భారాలు మోపుతున్నారన్నారు. మనకి ఎంత ఓస్తున్నారని కాకుండా మన నుండి ఎంత వసూలు చేస్తున్నారో ఆలోచించడం లేదన్నారు. ధరల పెరుగుదల మహిళలపై భారం పడడమే కాకుండా అనారోగ్యాలకి కూడా దారితీస్తుందని , సరైన ఆహారం లేక రక్త హీనతకు గురవుతున్నారన్నారు. మహిళా కార్మికులతో ఎక్కువ సమయం పని చేయించుకుని, వారి ఆరోగ్యాలను పట్టించుకోకుండా చాలీ చాలని కూలి ఇస్తున్నారని తెలిపారు. మహిళలు సీరియల్ కే పరిమితము అవుతున్నారే గానీ పేపరు చదివి, న్యూస్ ఛానల్స్ చూసి వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. మతం పేరుతో మహిళల పురోగతి కి ఆటంకాలు కలిగిస్తున్నారన్నారు. మహిళలపై జరోగే అత్యాచారాలు కూడా మతానికి అంటగడుతున్నారని అన్నారు. మహిళా సమస్యలపై పోరాడుతున్న ఐద్వా తో చేతులు కలిపి పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. శ్రామిక మహిళా రాష్ట్ర నాయకురాలు బేబిరాణి మాట్లాడుతూ మతం పేరుతో మహిళల తిరోగమనానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దారి తీస్తున్నాయన్నారు. మనువాదంతో మహిళలను వంటింటికే పరిమితం చేసే ధోరణియే సనాతన ధర్మం తీసుకొస్తున్నారని అన్నారు. ఎన్నికల ముందు అన్ని మతాలు ఒకటే అన్న నాయకులు ఎన్నికల తర్వాత మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని అన్నారు. మహిళల పురోగతి పోరాటాలతోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి వరలక్ష్మి, ట్రెజరర్ నాగజ్యోతి, ఉమెన్స్ కాలేజీ లెక్చరర్ పావని , ఐద్వా నాయకులు నాగవరలక్ష్మి , దేవి ,పద్మ, దేవుడమ్మ భవాని ,ధనలక్ష్మి, భూలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన గ్రామీణ సాంప్రదాయ క్రీడా పోటీలు



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 7:** జగ్గంపేట పోలీస్ సర్కిల్ పరిధిలో జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఈనెల 2,3,4,5,6 తేదీల్లో జరిగిన గ్రామీణ సాంప్రదాయ క్రీడా పోటీలు మంగళవారంతో ముగిశాయి. జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి జనసేన జగ్గంపేట ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి జ్యోతుల మణి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా మహిళలకు ముగ్గులు పోటీలు ఏర్పాటు చేసి గెలిచిన వారికి బహుమతులు అందించారు. అనంతరం ఈ ఆరు రోజుల పాటు జరిగిన పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేశారు. విజేతలను ముఖ్యఅతిథులు అభినందించారు. భోగి మంట వేసి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు, గండేపల్లి ఎస్ఐ యువి శివనాగబాబు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, పరిమి బాబు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, ముసిరెడ్డి నాగేశ్వరరావు, పాలచర్ల నాగేంద్రచౌదరి, బాలు సూరంపాలెం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ ని కలిసిన ఎంపి

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి




**కాకినాడ. పెన్ పవర్ జనవరి 7 :** కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు.
రాబోయే సంక్రాంతి పండుగ సందర్భంగా శాంతి భద్రతలను పరిరక్షించడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరడం జరిగింది. ముఖ్యంగా రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్న సామర్లకోట-కాకినాడ ఏడిబి రోడ్డులో ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. అలాగే రాత్రి సమయాల్లో సిబ్బంది గస్తీని మరింత పెంచి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా చేపట్టాలని కోరడం జరిగింది.

# జేఎన్టీయూకే యూసిఈకే లో 51 మంది విద్యార్థులకు స్కాలర్ షిప్పులు



**కాకినాడ. పెన్ పవర్ జనవరి 7 :** జేఎన్టీయూకే యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ లో మంగళవారం ఉదయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం సెమినార్ హాలు నందు బీటెక్ ప్రథమ ద్వితీయ తృతీయ సంవత్సరముల విద్యనభ్యసిస్తున్న 51 మంది విద్యార్థులకు కాకినాడ ఇంజనీరింగ్ అలూమ్ని ట్రస్ట్ ఫర్ సర్వీస్ (కీట్స్) ,లక్ష్మీ ఫౌండేషన్ లు సంయుక్తంగా స్కాలర్షిప్ లను అందజేశారు. యుసిఇకె వైస్ ప్రిన్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఎం స్వరూప రాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఇన్చార్జి విసి మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా అతిథులుగా ఓఎస్డి సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డి కోటేశ్వరరావు, ఐక్యూఏసీ ఇన్చార్జ్ డైరెక్టర్ ఎంహెచ్ఎం కృష్ణ ప్రసాద్ ,ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎన్ మోహన్ రావు, వైస్ ప్రిన్సిపల్ జివి ఎస్ఆర్ దీక్షితులు కీట్స్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీలు కే రమేష్ ఎం సంపత్ కుమార్లు విచ్చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ విసి మురళీకృష్ణ మాట్లాడుతూ యుసిఈకే లో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆర్థికంగా వెనుకబడిన మెరిట్ విద్యార్థులు 30 మందికి కీట్స్ సంస్థ ద్వారా ,బాలిక విద్యార్థులకు లక్ష్మీ ఫౌండేషన్ ద్వారా 21 మందికి, 20వేల రూపాయల చొప్పున మొత్తం 51 మంది విద్యార్థులకు స్కాలర్షిప్లు అందజేయడం అభినందనీయం అన్నారు. అమెరికా లోని విశ్వవిద్యాలయాలలో ప్రవేశాలకు సంబంధించి విద్యార్థులకు కీట్స్ సంస్థ మార్గదర్శకం చేస్తుందన్నారు. విద్యతో పాటు ఆరోగ్యం పారిశుధ్యం, వైద్య శిబిరాలు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు మొక్కలు నాటడం సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం మంచినీటి సదుపాయాలు కల్పించేందుకు కీట్స్ సంస్థ అహర్నిశలు కృషి చేయడం అభినందనీయం అన్నారు. ఓఎస్డి డి కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఈ స్కాలర్షిప్స్ ను సద్వినియోగపరచుకొని ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తమ వంతు ప్రయత్నం చేయాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకూడదనే సదుద్దేశంతో ప్రతిభావంతులైన విద్యార్థులకు తమ సంస్థ తరపున స్కాలర్షిప్స్ ను అందజేస్తున్నామని కిట్స్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీలు కే రమేష్ ఎం సంపత్ కుమార్ లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు అధ్యాపకులు రిటైర్డ్ ప్రొఫెసర్లు నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్.పవర్.క్యాలెండర్ ఆవిష్కరణ

**– ఎస్.ఐ.ఎం.సంతోష్,కుమార్**

**వి.ఆర్.పురం పెన్.పవర్.జనవరి.7** వి.ఆర్.పురం ఎస్.ఐ.ఎం.సంతోష్,కుమార్.
మంగళవారం పెన్.పవర్.క్యాలెండర్ ను ఆవిష్కరణ చేశారు. పెన్ పవర్ దినపత్రిక 2025 క్యాలెండర్ ను ప్రెస్ క్లబ్ సభ్యులు సమక్షంలో ఎస్.ఐ సంతోష్,కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా
ఎస్.ఐ.సంతోష్,కుమార్,మాట్లాడుతూ నిజాయితీ,ప్రజాపక్షంగా పోరాట స్ఫూర్తితో వార్తలు వ్రాయడమే పత్రికల మనుగడ కు ఆధారమని, అన్నారు. ప్రభుత్వాలకు అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు పనిచేయాలని, అన్నారు. సోషల్ మీడియా ప్రభావం వల్ల క్షణకాలంలో సమాచారం లోకమంతా ప్రచారం అయిపోతుందని జర్నలిస్టులు సమన్వయంతో సమన్యాయంతో సమాజానికి మేలు కలిగే విధంగా వార్తలు ప్రచురించాలని, కలం తన గళం విప్పితే అవినీతి పరులకు నిద్ర పట్టదని, సమాజం కోసం పత్రికలు పనిచేయాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద క్లబ్ సభ్యులు ఎ.నాగేంద్రబాబు, దన్నాన రామారావు, యం.సత్తి బాబు కె.కృపారావు. తదితరులు పాల్గొన్నారు.




# మంచు తెరలు కమ్ముకున్న అడ్డతీగల .



**అడ్డతీగల, పెన్ పవర్, జనవరి07:** మంగళవారం అడ్డతీగల లో మంచు తెరలు కమ్ముకుని గ్రామం మొత్తం మంచుతో నిండిపోయింది. విపరీతముగా మంచు కొరవడంతో, ఉదయం 9 గంటలకు కూడా చీకటి అలుముకుని ఉంది, 10 గంటల వరకు సూర్య భగవానుడు కనపడడం కష్టమయ్యింది, చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో వృద్ధులు ఇబ్బందికి గురి అయ్యారు. గ్రామంలో ప్రజలు ఇంత విపరీతముగా మంచు కురవడం దశాబ్ద కాలంగా ఎన్నడూ చూడలేదని అన్నారు. గ్రామంలో పిల్లలు విపరీతముగా మంచు కురవడంతో కేరింతలు కొడుతూ మంచు తెరలను ఆస్వాదించారు.

# సంక్రాంతి సంస్కృతికి నిదర్శనం.

- మునిసిపాలిటీ ఆధ్వర్యంలో.
- సంక్రాంతి సంబరాలు.
- ఆకట్టుకున్న రంగవల్లులు.



**మండపేట. పెన్ పవర్. జనవరి 7 :** తెలుగు వారి సంస్కృతి సంప్రదాయానికి సంక్రాంతి నిదర్శనమని మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి పేర్కొన్నారు. మండపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కమీషనర్ టివి రంగారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా చైర్ పర్సన్ రాణి, మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ లు పాల్గొన్నారు. ఈ సందర్భం గా పట్టణానికి చెందిన పలువురు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అందమైన రంగు రంగుల రంగవల్లి లు తీర్చిదిద్దారు. మెప్మా సి ఎం ఎం సుజాత పర్యవేక్షణ లో పోటీలు జరిగాయి. న్యాయ నిర్ణేతలు గా మున్సిపల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వి.సూర్యలత, జి.లత,ఎం.రామలక్ష్మి లు వ్యవహరించారు.
ఈ సందర్భంగా చైర్ పర్సన్ రాణి మాట్లాడుతూ సంక్రాంతి అంటే గోదావరి జిల్లా లు గుర్తుకు వస్తాయన్నారు. ఇక్కడ సందడి వీక్షించేందుకు పలు ప్రాంతాల నుండి ప్రజలు తరలి వస్తారన్నారు. తెలుగు పండుగలు ప్రాధాన్యత వివరించారు. కమిషనర్ టివి రంగారావు మాట్లాడుతూ మంగళవారం వివిధ ఆటల పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. బుదవారం స్థానిక అన్నపూర్ణ స్కూల్ లో అర్ పీ లు, మునిసిపల్ సిబ్బంది, ఉద్యోగులు అధికారులు తో క్రీడా పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. సాయంత్రం విజేతలకు బహుమతులు అందజేస్తారనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేగుళ్ల నారయ్యబాబు, కౌన్సిలర్ యరమాటి గంగరాజు, టిడిపి నాయకులు సిరంగు ఈశ్వర్, బుంగ సంజయ్ , వైసిపి నాయకులు అధికారి శ్రీనివాస్, సాధనల శివ భగవాన్,మునిసిపల్ డి ఈ శ్రీనివాస్, ఏ ఈ పవన్, సానిటరీ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు, అర్ వో జె వీ ఎస్ శాస్త్రి, అర్ ఐ అందే శ్రీనివాస్,
మేనేజర్ కె. దుర్గా హరిమొహన్, బి.ఆంజనేయులు,ఏ. శ్రీధర్,
మునిసిపల్ సిబ్బంది,ఉద్యోగులు, అర్ పి లు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**కరప, పెన్ పవర్, జనవరి 07:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్సపొందుతూ మంగళవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిని కథనం మేరకు కరపమండలం గొర్రిపూడి గ్రామానికి చెందిన మేడిశెట్టి మణికంఠ(27) వ్యవసాయ కూలీగా పనిచేస్తుంటాడు. డిశంబరునెల 31వ తేదీ రాత్రి మణికంఠ కేక్ తీసుకొచ్చేందుకు గొర్రిపూడి సెంటరుకు మోటార్ సైకిల్ పై వెళ్లి తిరిగి వస్తుండగా పీటీపుంతవద్ద అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి, పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్సకోసం అతనిని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటినుంచి చికిత్సపొందుతూ మృతి చెందాడు. మృతుడుకి భార్య, ఒకకుమార్తె ఉన్నారు. భార్య శ్రావణి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కరప ఎస్ఐ టి.సునీత కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 7 :** భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేకూర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర భూముల రీసర్వేకు చర్యలు చేపట్టినట్లు పెద్దాపురం తహసీల్దారు సిహెచ్ వెంకటలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలోని స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించిన రీ సర్వే గ్రామ సభలో తహసీల్దార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, చెరువులు, పోరంబోకు, అసైన్డ్ భూముల వివరాలు అలాగే గ్రామ సరిహద్దులు స్థితిగతులు, రికార్డులో ఉన్న గణాంకాలకు, వాస్తవ పరిస్థితులను ఈ రీ సర్వే ద్వారా నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఏ భూమి ఎవరి అధీనంలో ఉందో నమోదు చేయడంతోపాటు పట్టా భూములకు సంబంధించి అన్ని పత్రాలను పరిశీలించి సరిదిద్దడం జరుగుతుందన్నారు. అసైన్డ్ భూములైతే ప్రభుత్వం ఎవరికి పంపిణీ చేసింది, ఎవరు అనుభవిస్తున్నారనే వివరాలను కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. సర్వే ప్రారంభానికి ముందే రైతులకు పూర్తి సమాచారం ఇవ్వడం, దండోరా, టాంటాం ద్వారా ముందస్తుగా తెలియజేయడం జరుగుతుందని, అలాగే వారి వద్ద ఉన్న రికార్డుల



ఆధారంగా ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న వివరాలను సరిచూసుకుని హక్కు పత్రాలను నిర్ధారించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు నందూరి ప్రసాదరావు, ఎ.వి.వి.లక్ష్మి, మండల సర్వేయర్ పి.సామోరు, కూటమి నాయకులు మేడిది శ్రీనివాస్, మాదిరెడ్డి రామకృష్ణ, పెద్ది ధర్మరాజు, అధిక సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడిగా సుదర్శనం



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 7:** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పెద్దాపురం మండలాధ్యక్షుడిగా వాలుతిమ్మాపురం గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది చిలకపాటి సుదర్శనం నియమితులయ్యారు. మంగళవారం కాకినాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి ఎం.ఎం.పళ్ళంరాజు ఈ మేరకు నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యనారాయణ, పెద్దాపురం నియోజకవర్గ ఇన్ ఛార్జి తుమ్మల దొరబాబు, పెద్దాపురం పట్టణ అధ్యక్షుడు తోట కరుణాకర్ (సోనీ), తదితరులు పాల్గొన్నారు.

## ఆటలతో ఆరోగ్యం మెరుగుపడుతుంది



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 07:** ఆటలతో ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆలమూరు మండల టిడిపి అధ్యక్షులు,డిసి చైర్మన్ మెర్ల గోపాలం,ఎంపీడీవో రాజు అన్నారు.కోనసీమ క్రీడా ఉత్సవాల్లో భాగంగా మండల విద్యాశాఖ అధికారి 1 అప్పాజీ ఆధ్వర్యంలో ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో వాలీబాల్, కోకో,కబాడీ అథ్లెటిక్స్ తదితర ఆటలను నిర్వహించారు. పరిశీలకులుగా కోనసీమ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ ఆర్ కె పి ప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా,ఏఎంసీ మాజీ చైర్మన్ ఈదల నల్ల బాబు,ఈదల సత్తిబాబు,పెదపల్ల,సంధిపూడి సర్పంచులు ఏడిద సత్య శ్రీ ప్రసాద్, తోట భవాని,వ్యాయామ ఉపాధ్యాయులు సత్తిబాబు, గంగ పంచాయతీ కార్యదర్శి ఓబ్బిలిరెడ్డి వేణి, తదితరులు పాల్గొన్నారు.

## పంట కాలువలో పూడికల తొలగింపు



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 07:** జొన్నాడ నుంచి కలవచర్ల వెళ్లే ప్రధాన పంట కాలువ ఆక్రమణలకు గురై సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ అంశాన్ని రైతులు చింతలూరు నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాసరావుకు తెలియజేయడంతో ఆయన మంగళవారం పంట కాలువ స్థితిగతులను రైతులతో కలిసి పరిశీలించారు. బుధవారం పూడికతీత పనులు చేపడతామని ఆయన మీడియాకు తెలిపారు.

## కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు.సి ఐ దొరరాజు.



**మండపేట. పెన్ పవర్.జనవరి 7 :** సంక్రాంతి పురస్కరించుకొని కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని మండపేట రూరల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్, పి . దొరరాజు హెచ్చరించారు. మండపేట మండలం, కపిలేశ్వరపురం మండలం, రాయవరం మండల ప్రజలు సంక్రాంతి పండుగను ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు ఇవ్వకుండా సంస్కృతి, సాంప్రదాయ బద్ధంగా ఆహ్లాదకరమైన వాతావణంలో జరుపుకోవాలన్నారు.కోడిపందాలు, పేకాట గుండాట ఆడటం నిర్వహించడం పాల్గొనడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. గతంలో కోడి పందెలు ఆడిన వారిని, వాటిని నిర్వహించిన వారిని ఇప్పటివరకూ మండపేట రూరల్, రాయవరం, అంగర పోలిస్ స్టేషన్ పరిధిలో సుమారుగా 50 మందిని బైండోవర్ చేసినట్లు చెప్పారు. మండల మేజిస్ట్రేట్ ముందు హాజరిపరచినట్లు చెప్పారు. ఇంకా మిగిలిన వారిని బైండోవర్ చేస్తున్నట్లు తెలిపారు.మండపేట మండలం, కపిలేశ్వరపురం మండలం, రాయవరం మండలం లోని రైతులు మరే ఇతర భూ యజమానులు వారి స్థలాలలో కోడిపందాలు , గుండాట, పేకాట, రికార్డింగ్ డాన్స్, అశ్లీల నృత్యాలు వంటి మరే ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించుటకు అనుమతించరాదన్నారు. అలా అనుమతించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటమన్నారు.బైండోవర్ చేసిన వారు ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.కోడి కత్తులు కట్టేవారిపైనా, పందాలు నిర్వహించే వారిపైన పేకాట, గుండాట నిర్వాహకుల పైన చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## యాక్సెంచర్ ప్రాంగణ ఎంపికలలో ఆదిత్య విద్యార్థుల విజయకేతనం

### ఉద్యోగం సాధించిన 141 మంది ఆదిత్య డిగ్రీ కళాశాలల విద్యార్థులు




**కాకినాడ.పెన్ పవర్ జనవరి 7 :** బెంగళూరుకు చెందిన ప్రముఖ సి.ఎమ్.ఎమ్. లెవల్–5 సాఫ్ట్వేర్ కంపెనీ యాక్సెంచర్ సంస్థ యాజమాన్యం నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఉద్యోగాలకు ఆదిత్య డిగ్రీ కళాశాలలకు చెందిన 141 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఆదిత్య డిగ్రీ, పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్.నాయుడు తెలియజేశారు.డిగ్రీ అర్హతతో ఉద్యోగాలకు ఎంపికైన 141 మంది విద్యార్థులకు 3.5 లక్షలరూపాయల వార్షిక వేతనం లభిస్తుందని కంపెనీ హెచ్.ఆర్. ప్రతినిధులు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ, పీ.జి కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి మాట్లాడుతూ కంపెనీ ఏదైనా ఉద్యోగ సాధనలో ఆదిత్య విద్యార్థులు ముందుంటారని, డిగ్రీ ప్రథమ సంవత్సరం నుండి విద్యార్థులకు క్యాంపస్ రిక్రూట్మెంట్, సాఫ్ట్ స్కిల్స్ లలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, డిగ్రీ కళాశాలల చరిత్రలో ఎక్కడా లేని విధంగా విద్యార్థులకు మల్టీనేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు కల్పించడం కేవలం ఆదిత్యకే సాధ్యమని అన్నారు.

'ఉద్యోగం కావాలంటే ఆదిత్య' అనే విద్యార్థుల,తల్లిదండ్రుల కలను నెరవేరుస్తూ ఆదిత్య డిగ్రీ కళాశాలలు ముందుకు సాగుతున్నాయని అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు అన్నారు.

ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన 141 మంది విద్యార్థులను, విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన అధ్యాపక బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ ఎన్ సుగుణారెడ్డి ,అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు, ప్రిన్సిపాల్స్ కె కరుణ, డి బ్యూలా, ఎండి షాహిద్దిన్, సిహెచ్ ఫణి కుమార్, షేక్ రెహమాన్, డి రామకృష్ణ ప్లేస్మెంట్ కో–ఆర్డినేటర్స్ వి.ఎస్.ఎన్. కుమార్, కిషోర్ తదితర అధ్యాపకులు అభినందించారు.

## సీబిసీఎన్ సి ద్వారా విద్యా, వైద్య సేవల వ్యాప్తికి సహకారం అందిస్తా



- కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్
- ఘనంగా 75 వసంతాల వేడుకలు

**కాకినాడ.పెన్ పవర్ జనవరి 7 :** కాకినాడ విద్య, వైద్యా, ఆధ్యాత్మిక రంగాల్లో కోట్లమందికి సేవలు అందించిన సిబిసిఎన్ సి నార్త్ బాప్టిస్ట్ సర్కార్ అసోసియేషన్ ఆవిర్భవించి 75 వసంతాలు పూర్తి చేసుకోవడం సామాన్య విషయం కాదని ఇటువంటి అసోసియేషన్ను సమర్ధ వంతంగా నిర్వహించడానికి సత్తా కలిగిన వ్యక్తులు బాధ్యతలు చేపట్టడం గర్వకారణం అని అటువంటి సంస్థ మరిన్ని సేవలు అందించెందుకు తన వంతు సహకారం అందిస్తానని కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ భరోసా ఇచ్చారు.మంగళవారం సిబిసిఎన్సి ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడున్నర దశాబ్దాల కాలంగా విద్య,వైద్యం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సి బి సి యన్సీ సమాజంలో పేద మధ్యతరగతి వర్గానికి గణనీయమైన సేవలందించిందని, అలాంటి సంస్థని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది అన్నారు.ఈ నేపథ్యంలో కొత్త పాలక వర్గాన్ని ఆయన అభినందించారు. చైర్మన్ గా రెవరెండ్ డాక్టర్. ముత్తాబత్తుల రత్నకుమార్.ఎలక్షన్ కన్వీనర్ ముత్తాబత్తుల వెర్రియ్య (థామస్ గాబ్రియేల్) కె. సుకుమార్. పి. రత్నం రాజు,బి. బాలరాజు, కృష్ణ విజయబాబు లు నూతన పాలక వర్గంలో కీలక భూమిక పోషించనున్నారు.

## మోదీ పర్యటనను విజయవంతం చెయ్యాలి.
## చోడవరం కూటమి నాయకులతో ఎమ్మెల్యే వేగుళ్ళ సమావేశం.



**మండపేట.పెన్ పవర్. జనవరి 7:** ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 8 బుదవారం విశాఖపట్నం పర్యటన విజయవంతం చేయాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రధాని పర్యటన సందర్భం గా అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం ఇన్ ఛార్జ్ భాద్యతలు వేగుళ్ళ కు పార్టీ అధిష్ఠానం అప్పగించింది. దీంతో మంగళవారం ఎమ్మెల్యే వేగుళ్ళ చోడవరం లో పర్యటించారు. ఆ నియోజకవర్గంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేయాలన్నారు. చోడవరం నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో మోదీ సభకు కూటమి కార్యకర్తలు హాజరుకావాలన్నారు. దానికి సంబంధించి అక్కడి నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే కలిదిండి సూర్యనాగ సన్యాసిరాజు, కూటమి నాయకులు, తదితర్లు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడిని పరామర్శించిన నాయకులు





**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 7:** జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు నకిరెడ్డి విష్ణు ఇటీవలే అనారోగ్యానికి గురై కాకినాడ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేయించుకుని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విష్ణును మంగళవారం రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, ప్రముఖ పారిశ్రామికవేత్త కర్రి రామచంద్రారెడ్డి, జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు బద్ది సురేష్, జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర తదితరులు పరామర్శించి యోగక్షేమాలు, ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.

## పని ప్రదేశాల్లో కార్మిక శాఖ చట్టాల అమలు పక్కాగా జరగాలి.



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 07:** కార్మిక శాఖ చట్టాల ప్రకారం రిజిస్టర్లు,రికార్డులు నిర్వహించాలని అలా నిర్వహించకపోతే కోర్టు ద్వారా చర్యలు తీసుకుంటామని, అందుకే తప్పకుండా యజమానులు పని ప్రదేశాల్లో కార్మిక చట్టాలు పక్కాగా అమలయ్యేలా చూడాలని మండపేట సహాయ కార్మిక అధికారి కాశీ శివ నాగమల్లేశ్వరరావు పేర్కొన్నారు. కార్మిక శాఖ వారి ఆన్లైన్ తనిఖీ విధానంలో భాగంగా మంగళవారం ఆయన చొప్పెల్లలోని మూడు ఇటుక బట్టీల్లో తనిఖీలు నిర్వహించారు.ఇటుక బట్టి యజమానులు నిర్వహించాల్సిన రిజిస్టర్లు సక్రమంగా నిర్వహిస్తున్నారో లేదో పరిశీలించారు. అనంతరం రిజిస్టర్ల నిర్వహణలో ఉన్న లోపాలను సరి చేసుకోవాలని వారిని ఆదేశించారు. కార్మిక సంక్షేమ నిధికి తమ వద్ద పని చేస్తున్న కార్మికునికి రూ.100 చొప్పున బ్యాంకులో కానీ ఆన్లైన్ విధానంలో కానీ చెల్లించాలని, ఫారం ఎఫ్ పూర్తి చేసి నగదు కట్టిన చలానా జతపరిచి ఆ వివరాలను కార్మిక శాఖ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు. కార్మికులకు ఈ శ్రమ కార్డులను, పింఛను స్కీమును అమలు చేయాలని యజమానులకు తెలిపారు. కనీస వేతన చట్ట ప్రకారం జీతాలు చెల్లించి రిజిస్టర్లు రాయాలని సూచించారు. కార్మికులకు ఉద్యోగ నియామక ధ్రువపత్రాలు ఇచ్చి వాటి నకళ్ళను ఆఫీసులో ఇవ్వాలన్నారు. తనిఖీ చేసిన ఇటుకు బట్టిల్లో బాల కార్మికులు ఎవరూ లేరని, ఎవరైనా బాలలను పనిలో చేర్చుకోవాలని కోరినా అంగీకరించకుండా బాల కార్మిక నిషేధ చట్టం అమలు చేయాలని తెలిపారు.

## గొల్లలగుంటలో చింతాడ హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ తనిఖీ చేసిన అధికారులు





**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 7:** జగ్గంపేట మండలంలోని గొల్లలగుంటలో చింతాడ హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ను మంగళవారం అధికారుల బృందం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకట్రావు మాట్లాడుతూ పిల్లలతో హాస్టల్ నడిపే స్వచ్ఛంద సంస్థలు జే జే యాక్ట్ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఈ మూడు డిపార్ట్మెంట్ల పరిధిలో ఏదొక డిపార్ట్మెంట్ లో రెజిస్టర్ అయి ఉండాలని లేని పక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అందులో భాగంగా చింతాడ స్వచ్ఛంద సంస్థ జేజే యాక్ట్ లో రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్నందున ఇన్స్పెక్షన్ చేయడానికి వచ్చామన్నారు. ఈ ట్రస్టులో సుమారు 25 మంది చిన్నారులు ఉండగా వారికి అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థుల కోసం ట్రస్ట్ నిర్వాహకులు సమకూర్చిన బెడ్స్, ఫ్యాన్లు, డైనింగ్ హాల్, ఆటస్థలం, సీసీ కెమెరాలు, ఆహారం మెనూ, విద్యార్థుల వివరాలను పొందుపరిచే రిజిస్టర్ లను చూసారు. ఇంకా జగ్గంపేట మండలంలో ఏమైనా పిల్లలతో నడిపే సంస్థలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీవో చంద్రశేఖర్, సీడీపీఓ పూర్ణిమ, పీవో ఐసీ శ్రీనివాసరావు, ఎన్ ఐ సి విజయ, ఎల్ సి పి సుధాకర్ ఉన్నారు.

## పోషణ వాటిక ద్వారా తల్లులకు ఆకు కూరలు పంపిణీ



**గోకవరం, పెన్ పవర్, జనవరి 07 :** పౌష్టికాహారం తల్లులకు సమృద్ధిగా అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పోషణ వాటిక' కార్యక్రమంలో భాగంగా మంగళవారం కృష్ణునిపాలెంలో కిచెన్ గార్డెన్ ద్వారా పండించిన ఆకు కూరలను పంచాయతీ కార్యదర్శి రమణ కుమారి చేతుల మీదుగా పిల్లల తల్లులకు అందించడం జరిగింది. సేంద్రియ సాగుతో పండించిన తోటకూర,పాలకూర,గోంగూర, చుక్కకూర,కొత్తిమీర వంటి పోషకాలతో కూడిన ఆకుకూరలను తల్లులకు అందించారు. ఈ కార్యక్రమం లో ఎసిడిపిడి వరలక్ష్మి, సెక్టార్ సూపర్వైజర్ ఇందిరా రాణి,సూపర్వైజర్ రంజిని, అంగన్వాడీ టీచర్లు పెదపాటి అప్పయ్యమ్మ, టేకు దీనరత్నం హెల్పర్లు శిరీష, అరవాలమ్మ పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా బాలికలు ఆరోగ్యంగా ఉంటారు- అజయ్ బాబు





**గోపాలపురం,పెన్ పవర్, జనవరి 7:** కౌమార బాలికలు పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా ఎంతో ఆరోగ్యంగా ఉంటారని గోపాలపురం తహసిల్దార్ కే.అజయ్ బాబు అన్నారు. గోపాలపురంలో మంగళవారం కిషోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. సిడిపిఓ కే. నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి తాసిల్దార్ అజయ్ బాబు, ఎంపీడీవో బి ఎస్ ఎస్ శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి జి శ్రీనివాసరావు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యి మాట్లాడారు. అనంతరం సి డి పి ఓ నాగలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది అని అన్నారు. బాలికల సాధికారతా అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని 11 నుండి 18 సంవత్సరాల వయసుగల బాలికలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించడానికి ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందని అన్నారు. కౌమార దశలో ఉన్న బాలికల ఆరోగ్యం, పోషణ, విద్యతోపాటు వారి శ్రేయస్సు మెరుగుపరచడంపై దృష్టి పెడుతుందని అన్నారు. అనుబంధ పోషకాహార స్థితిని మెరుగుపరచడం ఆరోగ్యం పరిశుభ్రత పద్ధతులు ఋతుక్రమ ఆరోగ్య నిర్వహణ తదితర వాటిపై అవగాహన పెంచడం జరుగుతుందన్నారు. అలాగే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం అవసరమైన వైద్య సౌకర్యాలను అందించనున్నామన్నారు. యుక్త వయసులో ఉన్న బాలికలలో పాఠశాలల డ్రాప్ అవుట్ రేటును తగ్గించడం వారికి జీవనోపాధి కల్పించడం వృత్తి శిక్షణ నైపుణ్యాభివృద్ధి అందించడం జరుగుతుందన్నారు. అలాగే బాల్యవివాహాలు లింగ వివక్ష బాలికలపై హింస వంటి సమస్యలను పరిష్కరించేందుకు కమ్యూనిటీ ఆధారిత భయభ్రాంతులకు గురికాకుండా వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి నాయకత్వ లక్షణాలను పెంపొందించడం జరుగుతుందన్నారు. అలాగే సురక్షితమైన సహాయక వాతావరణన్ని కల్పించి బాల్య వివాహ నిరోధక చట్టం నుండి పిల్లల రక్షణ చట్టం పాల హక్కుల చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు ఏఎన్ఎంలు వివోలు అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశం ప్రారంభించారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి - ఎస్ ఐ సతీష్



**గోపాలపురం,పెన్ పవర్, జనవరి 7:** మండలంలోని గోపవరం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ప్రమాదవశాత్తు మరణించినట్లు గోపాలపురం ఎస్సై కే.సతీష్ కుమార్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఆయన కథనం ప్రకారం గోపవరం గ్రామానికి చెందిన కొట్ర లక్ష్మణ రావు (45) మొక్కజొన్నలు ఆడే యంత్రాన్ని తన భుజంపై పెట్టుకుని రహదారి వెంబడి వెళ్తున్నారు. అయితే కాళ్ళు జారి పడిపోవడంతో భుజం మీద ఉన్న మొక్కజొన్న యంత్రం తలమీద పడడంతో బలమైన గాయం అయింది. ఆ దెబ్బతో లక్ష్మణరావు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సతీష్ కుమార్ పేర్కొన్నారు.

# ఘనంగా ముగిసిన సి.బి.ఆర్ మెగా క్రీడా సంబరాలు





**జీలుగుమిల్లి పెన్ పవర్ జనవరి 7:** పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు జన్మదిన వేడుకలు మరియు సంక్రాంతి సంబరాలలో భాగంగా గత నెల 26వ తారీఖున ప్రారంభమైన సిబిఆర్ మెగా క్రీడా సంబరాల మంగళవారం 13 వ రోజుతో ముగి సాయి ఈ క్రీడా సంబరాలు నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏడు మండలాల నుండి వేలాదిమందిగా క్రీడాకారులు పాల్గొన్నారు క్రికెట్, వాలీబాల్, షటిల్, ఆర్చరీ, ముగ్గుల పోటీలు, ఆటలు నిర్వహించారు క్రికెట్ లో జీలుగుమిల్లి జట్టు
ప్రథమ స్థానం శివ టీమ్ కైవసం చేసుకోగా ద్వితీయ స్థానం లో బుట్టాయగూడెం నిలిచింది అలాగే వాలీబాల్ మల్లారం జట్టు విజయం సాధించి మొదటి స్థానంలో నిలవగా ద్వితీయ స్థానంలో బుట్టాయిగూడెం నిలిచింది
తృతీయ స్థానం అశ్వరావుపేట నాలుగవ స్థానం దాట్ల వారి గూడెం జట్లు నిలిచాయి విలువిద్య సాంప్రదాయ బాణం లో నిమ్మలపాడు గ్రామానికి చెందిన కే బాబురావు ప్రథమ స్థానంలో నిలువగా కోయిదా గ్రామం నుండి టి బాబురావు ద్వితీయ స్థానంలో నిలిచారు ఆధునిక బాణం లో మద్దిగట్ల గ్రామానికి చెందిన ఎస్ వెంకటేష్ అదే గ్రామానికి చెందిన ఎస్ దుర్గారావు ద్వితీయ స్థానంలో నిలిచారు అలాగే షటిల్ లో బుట్టాయిగూడెం నకు చెందిన సతీష్ జట్టు ప్రథమ స్థానంలో నిలువగా జీలుగుమిల్లి సాయి జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది ముగ్గుల పోటీలలో ప్రథమ స్థానంలో రుక్మిణి అనురాధ ద్వితీయ స్థానంలో పోసిరత్నం తృతీయ స్థానం లో నాగమణి నాల్గవ స్థానంలో లో సంధ్యారాణి నిలిచారు 13 రోజుల పాటు ఎంతో రసవత్తరంగా జరిగిన సి.బి.ఆర్ మెగా క్రీడాపోటీలలో పాల్గొన్న. క్రీడాకారులను గెలుపొందిన జట్లను అభినందించారు గెలుపొందిన క్రీడా జట్లకు బుధవారం 8 వ తారీఖున జరగబోయే ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జన్మదిన వేడుకలలో ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానోత్సవం జరుగనుంది ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి గద్ద మణుగు రవికుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి నియోజకవర్గ కూటమి నాయకులు క్రీడాకారులు క్రీడా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సంక్రాంతి సంబరాల్లో సాంప్రదాయ క్రీడల్ని ఆడాలి.








**జూద క్రీడలు శిక్షార్హ మైనవి: ప్రత్తిపాడు సిఐ.**

**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 7:** సంక్రాంతి సంబరాల్లో సాంప్రదాయ క్రీడలను మాత్రమే ఆడాలని ప్రత్తిపాడు సిఐ బి సూరి అప్పారావుపిలుపునిచ్చారు.
స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆట స్థల ప్రాంగణంలో ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంక్రాంతి క్రీడలు మంగళవారం ప్రారంభించారు. ఈ మేరకు వాలీబాల్ టీం ల సభ్యులతో కరచాలనం చేసి క్రీడా మైదానాన్ని రిబ్బన్ కట్ చేసి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు. స్థానిక ఎన్డీఏ శ్రేణులు ఎస్సై,సీఐలు రెండు టీములుగా ఏర్పడి వాలీబాల్ ఆటలో పాల్గొని యువకులతో స్నేహభావంతో ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పరిచారు. తొలుత క్రీడా ప్రాంగణంలో సభా వేదికపై యువకులను ఉద్దేశిస్తూ సీఐ మాట్లాడుతూ యువకులు ఎట్టి పరిస్థితుల్లోనూ జూద క్రీడలు ఆడరాదని అవి శిక్షా అర్హమైనవని అన్నారు. కోడిపందాలు, పేకాట,గుండాట వంటి జూధదాలను, సంబరాల పేరిట అశ్లీల నృత్య ప్రదర్శనలు చేస్తే అట్టివారిపైనా,నిర్వాహకుల పైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా సాంప్రదాయ బద్ధమైన వాలీబాల్, క్రికెట్,కబాడి వంటి సంప్రదాయమైన క్రీడలు యువత ఆడాలన్నారు. యువత ముగ్గుల పోటీలను ప్రోత్సహించాలన్నారు. సకుటుంబ పరివారంతో సంక్రాంతి ఉత్సవాలను ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. కాకినాడ జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాల్లో ఏలేశ్వరం ఎస్సై ఎన్.రామలింగేశ్వరరావు,మాజీ జడ్పిటిసి జ్యోతుల పెదబాబు,నగర పంచాయతీ కౌన్సిలర్లు బొద్దిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి,ఎండగుండి నాగబాబు,పి.శ్రీను,కోణాల వెంకటరమణ,ఆస్పత్రి అభివృద్ధి కమిటీ కో చైర్మన్ జొన్నాడ వీరబాబు, కర్రోతు గాంధీ,పెంటకోట శ్రీధర్,షేక్ ఇమ్రాన్,పోలీస్ సిబ్బంది మాణిక్యం, సత్తిబాబు,రామకృష్ణ,పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు టోర్నమెంట్ పాల్గొనే యువకులు పాల్గొన్నారు.

## ఆటలతో విద్యార్థులకు ఆరోగ్యం

### కోనసీమ క్రీడా ఉత్సవంలో ఎంపీడీవో బి.కె.ఎస్.ఎస్ వెంకట రామన్





**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 7:** కోనసీమ క్రీడా ఉత్సవం ఆటలతో ఆరోగ్యం అనే నిధానంతో పాఠశాల విద్యార్థులకు మండల స్థాయికిడా పోటీలు మంగళవారం మహాత్మా గాంధీ కళాశాల ఫౌండర్ పి.ఎస్,రాజు ప్రారంభించారు. మహాత్మా గాంధీ ఏయిడెడ్ హై స్కూల్ కీడా ప్రాంగణంలో 7, 8,9,తరగతి తరగతి హై స్కూల్ బాలులకు కబడ్డి,క్రికెట్ వాలీబాల్, కోకో, అథెంటిక్స్100 మీటర్స్,800మీటర్స్, లాంగ్ జంప్, షార్ట్ ఫుడ్, పోటీలు, నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బి.కె.ఎస్.ఎస్ వెంకట రామన్ మాట్లాడుతూ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కోనసీమ క్రీడోత్సవం ఆటలతో ఆరోగ్యాన్ని నినాదంతో నిర్వహించడం, ఈ క్రీడల్లో మండల స్థాయి లో ఉన్న పాఠశాల బాలుడు పాల్గొని వారి ప్రతిభను చాటుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ ఆఫీసర్ ఎం.వి. రామారావు, ఎంఈఓ పివి వరప్రసాద్, బి సాహెబ్. ఏవో రామ స్వరూప్. ఏ ఎల్ ఎస్ కోఆర్డినేట్ డి రమేష్. పేరవరం ఎమ్మెస్ డి ఓ పి శ్రీనివాస్, ఆర్గనైజర్ సెక్రెటరీ ఎన్ రవి రాజు, కొత్తపేట జోన్ ప్రెసిడెంట్ జి నాగబాబు, మండల పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

## పేకాట శిబిరలపై పోలీసులు దాడి



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 07:** మండల పరిధిలోని మడికి, చిలకలపాడు గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరలపై పోలీసులు దాడి చేశారు. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని మడికి, చిలకలపాడు గ్రామ శివారులో మంగళవారం రాత్రి పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్ తన సిబ్బందితో కలిసి దాడి చేసామన్నారు. ఈ దాడిలో జూదరులు 9 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ.18300 నగదును,104 ప్లే కార్డులను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసామన్నారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం

**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 7:** గా కుట్టు మిషన్ నేర్చుకోవడానికి వెళ్లిన మహిళ అదృశ్యమైన ఘటన బొబ్బర్లంక గ్రామంలో చోటుచేసుకుంది. మండలంలోని బొబ్బర్లంక గ్రామానికి చెందిన జెడ్డం జ్యోతి ర్మయి 20 సం, మూడు సంవత్సరాల క్రితం వివాహం అయి ఒక సంవత్సరం కాపురం అనంతరం విడాకులు తీసుకుంది. ఈనెల 5వ తేదీన ధవలేశ్వరం లో కుట్టు మిషన్ నేర్చుకోవడానికి వెళ్లి తిరిగి రాకపోవడంతో జ్యోతిర్మయి అన్న సతీష్ కుమార్, చుట్టుపక్క బంధువుల వద్ద ఆచూకీ తెలియకపోవడంతో మంగళవారం ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా స్టేషన్ ఎస్ ఐ ఎస్. రాము కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## జగ్గంపేటలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 7 :** జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు. ఈ మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ హాజరై స్వయంగా భోజనాలు వడ్డించడం జరిగింది. ఈ క్యాంటీన్ ద్వారా 500 మంది భోజనాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాజనాల శ్రీను, సూరపురెడ్డి నరేష్, మాదారపు వీరబాబు, తుమ్మల ఫణీంద్ర, తుమ్మల మనోజ్, గంధం శ్రీనివాస్, మొగిలి గంగాధర్, సత్తి సోమరాజు, గాది అప్పన్న, గండికోట పాండు, గండికోట శ్రీను, మచ్చా చైతన్య, మణికంఠ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గులు పోటీలు

**గోపాలపురం,పెన్ పవర్ జనవరి 7 :** మండలంలోని వేళ్లచింతలగూడం గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు ఏం.సారథి,సర్వేశ్వరరావు లు తెలిపారు. మధురంగా ఫౌండేషన్ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు సంక్రాంతి సంబరాలు కమిటీ ఆధ్వర్యంలో ఈ పోటీలు నియోజకవర్గస్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు. గోపాలపురం,దేవరపల్లి,నల్లజర్ల, ద్వారకాతిరుమల మండలాలతో పాటు వేళ్లచింతలగూడెం గ్రామంలో సైతం 13వ తేదీన ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 14వ తేదీన వాళ్ల చింతలగూడెం గ్రామంలో ఫైనల్ పోటీలు ఉంటాయన్నారు. ఒక్క టీం కు ఆరుగురు సభ్యులు ఉండవచ్చని ఒక్కొక్క మండలం నుండి అయిదు జట్లను తీసుకుని వారికి ఫైనల్ పోటీలు నిర్వహిస్తామన్నారు. మొదటి బహుమతి కాసు బంగారం,రెండవ బహుమతి వెండి కంచం,మూడవ బహుమతి పట్టుచీర అందించడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్నవారు 9705655999 , 8096117917 నంబర్లను సంప్రదించాలని సారథి,సర్వేశ్వరరావులు కోరారు.

# పెన్ పవర్ క్యాలెండర్ ఆవిష్కరణ.




**అడ్డతీగల, పెన్ పవర్, జనవరి 07:** పెన్ పవర్ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను అడ్డతీగల తాసిల్దార్ కె. సూర్యారావు మంగళవారం ఆవిష్కరించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో పెన్ పవర్ విలేఖరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన, క్యాలెండర్ ఆవిష్కరణలో తాసిల్దార్ కె. సూర్యారావు మాట్లాడుతూ, అడ్డతీగల తాసిల్దారుగా సుమారు రెండు నెలల క్రితం బాధ్యతలు చేపట్టడం జరిగిందని, పెన్ పవర్ క్యాలెండర్ తన చేతుల మీదుగా ఆవిష్కరింపబడడం చాలా ఆనందంగా ఉందని, పత్రిక ప్రజల పక్షాన ఉండి ప్రజల సమస్యలలో పాలుపంచుకోవాలని ప్రజల ఇబ్బందులను, అధికారుల దృష్టికి తీసుకురావడంలో కీలకపాత్ర వహించాలని అలాగే ప్రజలకు ప్రభుత్వానికి పత్రిక వారధిలా పనిచేయాలని తాసిల్దార్ కె. సూర్యారావు కోరారు.

## ప్రసాదం తయారీ విభాగం పరిశీలన



**అన్నవరం, పెన్ పవర్, జనవరి 7 :** అన్నవరం దేవస్థానం కొండపైన ప్రసాదం తయారు చేసే విభాగాన్ని(భూతాధి) కార్యనిర్వహణ అధికారి సుబ్బారావు మంగళవారం పరిశీలించారు. ప్రసాదం నాణ్యత ,దిట్టం వంటి అంశాల పై సంబంధిత విభాగపు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రసాదం తయారీలో కానీ నాణ్యతలో కానీ ఎటువంటి రాజీ పడొద్దని భక్తులకు అత్యంత రుచికరమైన ప్రసాదాన్ని అందించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగానే గాక దేశవ్యాప్తంగా అన్నవరం సత్యదేవుని ప్రసాదానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ప్రతిరోజు సుమారు 5వేల కేజీలు ప్రసాదం తయారవుతుందని 30 వేల నుంచి 40 వేల ప్రసాదం ప్యాకెట్లు విక్రయం అవుతాయని విభాగపు అధికారులు భాస్కర్, లక్ష్మీనారాయణ ఈవోకు తెలిపారు. ఏఈఓ డివిఎస్ కృష్ణారావు ఇతర అధికారులు ఉన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఆర్టీవో.



**అడ్డతీగల, పెన్ పవర్, జనవరి 07:** మండల కేంద్రమైన అడ్డతీగల లో మంగళవారం రంపచోడవరం ఆర్టీవో రాజేష్ కుమార్ వాహనాలు తనిఖీ నిర్వహించారు. పత్రాలు సరిలేని వాహనాలకు అపరాధ రుసుము విధించడం జరిగిందని ఆర్టీవో తెలిపారు. సుమారుగా 70 వేల రూపాయలు అపరాధ రుసుము విధించడం జరిగిందని ఆర్టీవో తెలిపారు. లైసెన్స్ లేని వారిని వెంటనే రంపచోడవరం ఆర్టీవో ఆఫీస్ కు వచ్చి లైసెన్సులు చేయించుకోవాలని అవగాహన కల్పించారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్, సి.బుక్కు, పొల్యూషన్ వంటి పత్రాలను వాహనం వెంట ఉంచుకోవాలని, లేకుంటే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంది అని వాహనదారులకు తెలిపారు.

## పోషణ వాటిక ద్వారా తల్లులకు ఆకు కూరలు అందజేత

- ఆకుకూరలతో తల్లులకు ఎంతో ఆరోగ్యం
- పంచాయతీ కార్యదర్శి రమణకుమారి



**పెన్ పవర్, జనవరి 07:** పౌష్టికాహారం తల్లులకు సమృద్ధిగా అందించాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోషణ వాటిక కార్యక్రమం మంచి ఫలితాలను అందిస్తున్నది. ఇందులో భాగంగా కృష్ణునిపాలెంలో కిచెన్ గార్డెన్ ద్వారా పండించిన ఆకు కూరలను కృష్ణుని పాలెం పంచాయతీ కార్యదర్శి రమణ కుమారి చేతుల మీదుగా తల్లులకు అందించడం జరిగింది. సేంద్రియ సాగుతో పండించిన తోటకూర,పాలకూర,గోంగూర, చుక్కకూర,కొత్తిమీర వంటి పోషకాలతో కూడిన ఆకుకూరలను తల్లులకు అందించారు. ఈ కార్యక్రమం లో ఎ సి డి పి డి వరలక్ష్మి, సెక్టార్ సూపర్ వైజర్ ఇందిరా రాణి,సూపర్ వైజర్ రంజిని, అంగన్వాడీ టీచర్లు పెదపాటి అప్పయ్యమ్మ, టేకు దీన రత్నం హెల్పర్లు శిరీష, అరవాలమ్మ, తల్లులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక పెన్షన్లు పరిశీలించిన ప్రత్యేక వైద్య బృందం





**గోకవరం, పెన్ పవర్, జనవరి 07 :** మండలంలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిగా ప్రభుత్వం ద్వారా పదిహేను వేల రూపాయలు పెన్షన్ అందుకుంటున్న వారి వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలతో మంగళవారం ప్రత్యేక వైద్య బృందం తనిఖీ చేశారు . మండలంలోని కామరాజుపేట గ్రామంలో కాకినాడ జిల్లా నుండి వచ్చిన డాక్టర్ వినోద, డాక్టర్ సత్యసాగర్, స్థానిక పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సునీల్ బృందం లబ్దిదారుల ఇళ్ళవద్దకు వెళ్లి వైద్యపరీక్షలు నిర్వహించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో రెండురోజులు చేపట్టే ఈ కార్యక్రమంలో 33 మంది పెన్షనర్లను వైద్య బృందం తనిఖీ చేయనున్నది.వైద్యబృందం వెంట స్థానిక వైద్య ఆరోగ్య సిబ్బంది ఎమ్పీహెచ్ఈఓ డిఎన్ మూర్తి,వినోలియ కుమారస్వామి శాంతకుమారి వరలక్ష్మి అప్పారావు శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది మహ్మద్ అంజాద్ అలీ సత్యనారాయణ ఐశ్వర్య తమ్మయ్య ఉన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహం అపహరణ





**వి.ఆర్.పురం పెన్.పవర్.జనవరి.7:**మండలంలోని రేఖపల్లి గ్రామంలో వెలసియున్న శ్రీ కోట మైసమ్మ తల్లి ఆలయంలో ప్రతిష్టించిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహం మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని దొంగలు విగ్రహాన్ని అపహరించారు.

ఈ దేవాలయంలో గత నెల నాగబంధం విగ్రహం దొంగిలించడం జరిగిందని,వడ్డిగూడెం వెలసియున్న శ్రీ సతీ పార్వతి రుద్ర కోటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహాలను దొంగిలించారని,వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయని, హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు ఆరోపించారు.హిందువుల మనోభావాలను దెబ్బతీసి హిందువులను రెచ్చగొట్టే చర్యలు మానుకోవాలని,లేనిచో తీవ్ర ఆగ్రహాన్ని ఎదుర్కోవలసి వస్తుందని, హెచ్చరించారు.ఇకనైనా సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టాలని ప్రజలు,హిందూ ధర్మ పరిరక్షణ సభ్యులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు,బొర్రా కామేశ్వరి,దుర్గాప్రసాద్,ప్రసాద్,బి.రాజు నాగేశ్వరరావు,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కంచె లో పడి ఒకరు మృతి, ఒకరికి గాయాలు





**వై రామవరం,పెన్ పవర్, జనవరి 7:** అడవి జంతువుల కోసం ఏర్పాటుచేసిన విద్యుత్ కంచె లో ప్రమాదవశాత్తు పడి ఒకరు మృతి చెందగా, మరొకరికి గాయాలు అయ్యాయని ధారగడ్డ ఉప సర్పంచ్ ఎస్ రాఘవ తెలిపారు.

ఆయన తెలిపిన వివరాల ప్రకారం ధారగడ్డ పంచాయితీ దుంపవలస జలపాతం వద్ద సోమవారం రాత్రి వేటకు ఇద్దరు గిరిజనులు వెళ్లారని తెలిపారు. అడవి జంతువుల కోసం ఏర్పాటుచేసిన విద్యుత్ కంచెలో పడి బురద వలస గ్రామానికి చెందిన కడబాల చెంబు రెడ్డి (40), అక్కడే మృతి చెందగా చెదల పండు రెడ్డికి గాయాలయ్యాయి అని తెలిపారు. గాయపడిన వ్యక్తిని గుర్తేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారని అన్నారు. తరచూ విద్యుత్ కంచెల వల్ల ప్రమాదాల సంభవిస్తూ ఉన్న, అడవి జంతువుల వేటకు విద్యుత్ కంచెలను ఉపయోగిస్తూనే ఉన్నారని ఆయన అన్నారు. రాత్రి సమయంలో అత్యవసర పరిస్థితులలో బయటకు వెళ్లాలంటే భయపడే పరిస్థితులు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ కంచెల నిరోధానికి కఠిన చర్యలు తీసుకోవాలని రాఘవ డిమాండ్ చేస్తున్నారు. సంఘటన స్థలానికి వైరామవరం ఎస్సై రామకృష్ణ, అడ్డతీగల సీఐ నరసింహమూర్తి చేరుకొని విచారణ చేపట్టారని తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రంపచోడవరం ప్రభుత్వాసుపత్రికి తరలించనున్నట్లు తెలిపారు.

## నిర్వాసితులకు కూటమి తెచ్చిన పండుగ

- పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు
- పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జనవరి 7:** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలలోనే పరిహారం ఇచ్చి ఆదుకుందని పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు, పోలవరం నియోజకవర్గ జనసేన పార్టీ అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్ అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసి వివరించినట్లు వారు తెలిపారు .నవంబర్లో జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే బాలరాజు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగింది. కూటమి ప్రభుత్వం స్పందించి నిర్వాసితుల ఖాతాలో 815 కోట్లు పరిహారం జమ చేయడం జరిగింది అని వారు తెలిపారు. ఏలూరు జిల్లాలో పోలవరం, వేలేరుపాడు, కుకునూరు తో పాటు అల్లూరి జిల్లా లో ఐదు మండలాల గ్రామాలలో ఉన్న సుమారు పదివేల మంది నిర్వాసితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు .గత ప్రభుత్వంలో పరిహారం కోసం నిర్వాసితులు ఎదురుచూసి ఎంతో నిరుత్సాహపడ్డారు అని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలోనే నిర్వాసితుల పరిహారం ఇచ్చి ఆదుకోవడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు .ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు నిర్వాసితులు పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారని అన్నారు. సంక్రాంతి పండుగ వాతావరణం పది రోజులు ముందుగానే వచ్చినట్లుగా ఉందని నిర్వాసితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు .అదేవిధంగా పోలవరం నియోజకవర్గం లో సిసి రోడ్లు, తారు రోడ్లు, మంచినీటి సౌకర్యాలు కల్పించడంతో ప్రజలంతా కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపిస్తున్నారని అన్నారు .కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు అన్ని దశలవారీగా అమలు చేయడం జరుగుతుందని వారు అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కూటమి నాయకులు ,అధికారులు చొరవ చూపాలని అన్నారు.

## కోరం లేదనే కారణంతో మూడో పీసా గ్రామసభ వాయిదా.





**దేవీపట్నం,పెన్ పవర్,జనవరి7:**దేవీపట్నం మండలం,ఇందుకూరు రెవెన్యూ గ్రామంలోని గ్రామ సచివాలయం నందు ఏర్పాటు చేసిన మూడు పీసా గ్రామ సభ ఎన్నికలు కోరం లేదని కారణంతో దేవీ పట్నం ఎలక్షన్ అధికారి వెంకటేష్ వాయిదా వేశామన్నారు.ఈ పీసా గ్రామసభకు సర్పంచ్ కోసు లక్ష్మణ్ అధ్యక్షత వహించారు.ఇందుకూరు గ్రామ పంచాయితీ సెక్రటరీ సత్యనారాయణ సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్,డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం,మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ....ఇందుకూరు గ్రామంలో ఈ రోజు జరగవలసిన మూడో పీసా గ్రామసభ ఎలక్షన్ కోరం లేదని కారణంతో వాయిదా పడింది.ఈవిధంగా మన్యం ప్రాంతంలో అనేక గ్రామ పంచాయితీలలో కోరం లేదని కారణంతో పీసా గ్రామసభ ఎలక్షన్స్ వాయిదా మీద వాయిదాలు పడుతుంటే షెడ్యూల్డ్ ప్రాంతంలో అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంటుందన్నారు.ఈవిధంగా కొనసాగితే ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు పూర్తి అయ్యిన ఆదివాసులకు అందని ద్రాక్షగానే మారుతుందన్నారు.ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి ఇందుకూరు గ్రామం మరియు సమస్యాత్మకంగా ఉన్న ఉన్న ప్రదేశాలలో పీసా గ్రామసభ ఎన్నికలకు బ్యాలెట్ ఓటింగ్ సిస్టం (సీక్రెట్ ఓటింగ్) ఏర్పాటు చేయడం ఉత్తమం అన్నారు.ఈ పీసా గ్రామసభ ఎన్నికలకు రాజకీయ పార్టీల ప్రతినిధుల జోక్యం లేకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

## కాకినాడ ఎంపీని కలిసిన అన్నవరం ఈవో



**అన్నవరం, పెన్ పవర్, జనవరి 7:** జనసేన పార్టీ కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ను అన్నవరం దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాకినాడ లోని ఎంపీ నివాసానికి దేవస్థానం ఏఈఓ డీవీఎస్ కృష్ణారావుతో కలిసి వెళ్లి స్వామివారి ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎంపీ తో కాసేపు ముచ్చటించారు. దేవస్థానం అభివృద్ధికి సహకరించాలని కేంద్రం నుంచి నిధులు మంజూరు అయ్యేలా తమ వంతు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఈవో సీసీ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# మొదలైన మోడీ గేమ్...

**విజయవాడ, జనవరి 7, పెన్ పవర్::** ఆంధ్రప్రదేశ్ లో నరేంద్ర మోదీ గేమ్ మొదలయినట్లే కనిపిస్తుంది. నరేంద్ర మోదీని ఆషామాషీగా అనుకోవడానికి వీలులేదు. ఆయన దూర దృష్టితో ఆలోచించి ఏ రాజకీయ నిర్ణయమైనా ఉంటుంది. అంతే తప్ప తాత్కాలికంగా ఎటువంటి డెసిషన్లు ఉండవు. అదే సమయంలో మనతో మోదీ అనుకూలంగా ఉన్నారనుకోవడం కూడా అంతే తప్పు అవుతుంది. ఎందుకంటే తనకు ఇబ్బందిగా మారతారనుకున్న వారిని మోదీ కట్టడి చేయడానికే ఎక్కువ ప్రయత్నం చేస్తారన్నది దాదాపు దశాబ్దన్నర జాతీయ రాజకీయాలు చూసిన వారికి ఎవరికైనా ఇలాగే తెలుస్తుంది. మొన్న జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి ఆశించిన స్థాయిలో సీట్లు రాలేదు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఆధారపడాల్సి వచ్చింది. ఆయన పైకి ఇద్దరితో నవ్వుతూ కనిపించినప్పటికీ లోలోపల మాత్రం ఇద్దరినీ రాజకీయంగా కొంత అణిచివేసే ప్రయత్నం చేస్తారన్నది రాజకీయ వర్గాల్లో సాగుతున్న విశ్లే?షణలు బట్టి అర్థమవుతుంది. అందులోనూ చంద్రబాబు లాంటి సీనియర్ నేతను కంట్రోల్ చేయడం మోదీకి అవసరం అని మోదీ ఖచ్చితంగా భావిస్తారు. చంద్రబాబు నిజానికి మోదీ కంటే సీనియర్ నేత. రాజకీయాల్లో మోదీతో పా?టు ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. అయితే అనేకసార్లు బీజేపీతో పొత్తు పెట్టుకోవడం తెగదెంపులు చేసుకోవడం ఆయనకు అలవాటు. నితీష్ కుమార్ కూడా అంతే. అందుకే ఇద్దరు సీనియర్ నేతలను మోదీ నమ్మే అవకాశమే లేదు. అందుకే జమిలి ఎన్నికలకు వెళ్లినా వీరిద్దరి విషయంలో ఒకింత జాగ్రత్త పడతారంటున్నారు. బీహార్, ఆంధ్రప్రదేశ్ లలో ఒకింత ఇద్దరు నేతల గ్రిప్ ను తగ్గించేందుకు మోదీ ప్రయత్నిస్తారన్నది తెలుగుదేశం పార్టీ నేతలు సయితం అనుమానిస్తున్నారు. తనను శాసించే పరిస్థితిని మోదీ తెచ్చుకోరు. తన చేయి పైన ఉండాలని, తనను ఒకరు యాచించాలి తప్ప డిమాండ్ చేయడం మాత్రం ఆయన సహించలేరన్నది మోదీ నైజం తెలిసిన వారు ఎవరైనా ఒప్పుకునే విషయం. అందుకే ఈ ఇద్దరు సీనియర్ నేతలైన నితీష్ కుమార్, చంద్రబాబుల విషయంలో మోదీ ఇప్పటికే స్కెచ్ వేసి ఉంటారన్నది భావిస్తున్నారు. వారిని రాజకీయంగా కొంత బలహీనం చేయగలిగితేనే పది కాలాల పాటు పాలన సాగించవచ్చన్న ఆలోచన సహజంగానే మోదీలో ఉంటుందని చెబుతున్నారు.అందులో భాగంగానే పవన్ కల్యాణ్ ను ఆంధ్రప్రదేశ్ లో హైలెట్ చేయాలని మోదీ భావిస్తున్నారు. పవన్ కల్యాణ్ కొంతకాలం ఢిల్లీ పర్యటన ముగించుకుని వచ్చిన వెంటనే కాకినాడ పోర్టు పైన పడటం కూడా ఒకింత ఢిల్లీ వ్యూహమేనన్న వారు కూడా లేకపోలేదు. అయితే అందులో నిజమెంత? అన్నది పక్కన పెడితే.. చంద్రబాబు గతంలో మాదిరిగా మోదీని డిమాండ్ చేయలేరు. ఎందుకంటే ఏపీలో పవన్ అవసరం చంద్రబాబుకు ఉంది. ఎన్నికలు ఎప్పుడు జరిగినా



మరోసారి పవన్ తో కలసి ప్రయాణం చేస్తేనే అధికారం దక్కుతుంది. ఆ వీక్ నెస్ తోనే పవన్ ను మోదీ మంచి చేసుకుంటున్నారు. వీలయినప్పుడల్లా పవన్ ను పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. పవన్ కల్యాణ్ కు ఢిల్లీ స్థాయిలో ఒక రోడ్ మ్యాప్ ను కూడా రూపొందించే అవకాశాలున్నాయి. వచ్చే ఎన్నికల నాటికి పవన్ కల్యాణ్ అత్యధిక స్థానాలను కోరే ఛాన్స్ తో పాటు సీఎం సీటు షేరింగ్ విషయంపై కూడా ఒప్పందం చేసుకోవాలన్న ప్రతిపాదన తీసుకు వచ్చినా ఆశ్చర్యం లేదన్నది రాజకీయవర్గాల అంచనాగా వినిపిస్తుంది. చంద్రబాబు రాజకీయ చాణక్యుడు అయితే.. మోదీ అంతకు మించి. చంద్రబాబు భయం కూడా అదే. మోదీని వదిలి పవన్ బయటకు రారు. అలా ఫిక్స్ చేయడంలో నరేంద్ర మోదీ ఇప్పటికే సక్సెస్ అయినట్లు ఏపీ రాజకీయాలు పరిశీలించిన వారికి ఎవరికైనా అర్థమవుతుంది. మొత్తం మీద దక్షిణాదిలో పట్టు పెంచుకోవాలంటే ఏపీలో గ్రిప్ సంపాదించాలన్న మోదీ ఆలోచనతో పవన్ కు రానున్న కాలంలో మరింత ప్రయారిటీ ఇస్తారన్న అంచనాలు వినపడుతున్నాయి. రేపు ఎనిమిదోతేదీన విశాఖ పర్యటనలో కూడా మోదీ పవన్ కు ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలున్నాయిఅందుకేచంద్రబాబు నాయుడు పెద్దగా రాష్ట్ర ప్రయోజనాల విషయంలో డిమాండ్ చేయలేని పరిస్థితి ఉంది. కూటమితోనే వచ్చే ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో ఉన్న చంద్రబాబు ఈసారి మాత్రం పవన్, మోదీలను దూరం చేసుకునే ఆలోచన చేయరు. రాజధాని అమరావతి నిధుల విషయంలోనూ కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు ఇవ్వలేదు. కేవలం ప్రపంచ బ్యాంకు రుణం ఇచ్చేందుకు మాత్రమే సహకారం అందించింది. అదే సమయంలో జగన్ విషయంలోనూ ఒకింత మోదీ సాఫ్ట్ కార్నర్ లో ఉన్నారని హస్తిన వర్గాలు చెబుతున్నాయి. చంద్రబాబును కొంత కట్టడి చేయాలంటే జగన్ ను ఇబ్బంది పెట్టకూడదన్న ఆలోచనలో ఢిల్లీ పెద్దలు ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. అదే జగన్ ధైర్యం అని కూడా అంటున్నారు. ఇటీవల అమిత్ షాతో విజయసాయిరెడ్డి సమావేశం కూడా అందులో భాగమేనంటున్నారు. అలాగే జగన్ కేసుల విషయంలో కూడా ఎటూ తేల్చుకుండా చూసి చంద్రబాబుకు చెక్ పెట్టడమే కమలం పెద్దల ఆలోచనగా ఉందన్న టాక్ కూడా బలంగా వినిపిస్తుంది. మొత్తం మీద కూటమి కలిసి ఉన్నప్పటికీ బలమైన నేతలను బలహీన పర్చే యత్నాలు మాత్రం ప్రారంభమయ్యాయనే అంటున్నారు. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# విశాఖ రైల్వే జోన్.. ఒడిస్సా అభ్యంతరం

**విశాఖపట్టణం, జనవరి 7, పెన్ పవర్::** ఏపీలో కొత్తగా ఏర్పాటు కానున్న రైల్వే డివిజన్‌లో వాల్తేర్ డివిజన్ భాగం కానుంది. వాల్తేర్ రైల్వే డివిజన్‌ను ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ నుంచి వేరు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం ఒడిశాపై తీవ్ర ఆర్థిక పరిణామాలకు దారి తీస్తుందని ఒడిశాలో ప్రధాన ప్రతిపక్షమైన బీజేడీ ఆందోళన వ్యక్తం చేసింది.వాల్తేర్ డివిజన్ విశాఖ కేంద్రంగా ఏర్పాటయ్యే జోన్‌లో కలిపే అంశంపై బీజేపీ ప్రభుత్వం మౌనం వహించడాన్ని ఆ పార్టీ ప్రశ్నించింది. రాయగడలో కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటును బీజేడీ స్వాగతించింది.రాయగడలో కొత్త రైల్వే డివిజన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం శంకుస్థాపన చేశారు.ఈస్ట్ కోస్ట్ రైల్వే నుంచి ఆదాయాన్ని ఆర్జించే భాగమైన వాల్తేరు డివిజన్ ను విడ దీయడం కేవలం ఆంధ్రప్రదేశ్ ను ప్రసన్నం చేసుకోవడమే లక్ష్యమని బీజేడీ నేత బ్రుగు బక్షిపాత్ర ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై వారు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఈసీవోఆర్ పరిధిలో అత్యధిక ఆదాయాన్ని ఆర్జించే డివిజన్లలో వాల్తేరు రైల్వే డివిజన్ ఒకటని పేర్కొన్నారు.డివిజన్ ను విభజించి ఈసీఓఆర్ కు కీలకమైన ఆదాయాన్ని ఆర్జించే భాగాన్ని దక్షిణ కోస్తా రైల్వే జోన్ కు బదలాయించాలన్న నిర్ణయం ఆంధ్రప్రదేశ్ ను, ముఖ్యంగా దాని రాజకీయ నాయకత్వాన్ని ప్రసన్నం చేసుకునే ప్రయత్నం మాత్రమేనని బక్షిపాత్ర విమర్శించారు.దేశంలోనే అతిపెద్ద సరుకు రవాణా ఆదాయం ఆర్జిస్తున్న కొత్తవలస-కిరండూల్ (కేకే) లైన్ సహా 1,052 కిలోమీటర్లకు పైగా రైలు మార్గాలను కవర్ చేసే వాల్తేరు డివిజన్ ఇకపై కొత్త జోన్‌లో భాగం కానుంది.వాల్తేరు డివిజన్‌లో 300 డీజిల్ లోకోమోటివ్‌లను ఉంచే సామర్థ్యంతో భారతీయ రైల్వేలో అతిపెద్ద డీజిల్ లోకో షెడ్ ఉందని, లోడింగ్ లో 75 మిలియన్ టన్నుల మార్కును దాటిన డివిజన్ గా, 2024 మార్చి 31 నాటికి రూ.10,000 కోట్ల ఆదాయాన్ని దాటిన డివిజన్ గా గుర్తింపు ఉంది.వాల్తేరు జోన్ దేశంలోనే అత్యధిక ఆదాయాన్ని ఆర్జించే, సరుకు రవాణా విభాగాల్లో ఒకటిగా నిలిచిందని, రాష్ట్ర రైల్వే మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయడానికి ఒడిశా ప్రాంతాలైన జరీకెలా, బండముండా, రూర్కెలా, ఝూర్సుగుడా, బెల్పహాడ్, కియోంఝర్, మయూర్భంజ్, బాలాసోర్ జిల్లాలను ఈస్ట్ కోస్ట్



రైల్వేలకు బదిలీ చేయాలని బీజేడీ డిమాండ్ చేసింది.ఈ మార్పు ఒడిశా ప్రయోజనాలను కాపాడుతుందని, రాష్ట్ర ఆర్థిక అవకాశాలను మెరుగు పరుస్తుందని బీజేడీ భావిస్తోంది. రాష్ట్రంలో రైల్వే జోన్లను సమగ్రంగా సమీక్షించాలని డిమాండ్ చేస్తూ, ప్రస్తుతం ఆగ్నేయ రైల్వే పరిధిలో ఉన్న బాలాసోర్, మయూర్భంజ్ మరియు కియోంఝర్ వంటి జిల్లాలను కలిగి ఉన్న ఉత్తర ఒడిశాలో కొత్త డివిజన్ను సృష్టించాలని ఆ పార్టీ ప్రతిపాదించింది.ప్రస్తుతం చక్రధర్పూర్ డివిజన్లో భాగంగా ఉన్న ఝూర్సుగూడ మరియు సుందర్గఢ్లను కలుపుతూ కొత్త రూర్కెలా డివిజన్ను ఏర్పాటు చేయాలని పార్టీ ప్రతిపాదించింది. ఈ చర్యలు ఒడిశాలో మెరుగైన పరిపాలనకు, మెరుగైన రైల్వే సేవలకు దోహదం చేస్తాయని బీజేడీ నేతలు తెలిపారు.వాల్తేరు డివిజన్ ఈసీవోఆర్ నుంచి విడిపోయినప్పుడు బీజేపీ ఎంపీలు మౌనం వహించారని మాజీ ఎంపీ ప్రదీప్ మాఝీ విమర్శించారు.ఒడిశాను ప్రభావితం చేసే కీలక అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం మౌనం వహిస్తోందని ఆరోపించారు.ఒడిశాలోని మల్కన్ గిరి ప్రాంతంపై ప్రతికూల పరిణామాలు ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ లోని వివాదాస్పద పోలవరం ప్రాజెక్టుకు రూ.12,000 కోట్లు కేటాయించాలని గతంలో నిర్ణయం తీసుకున్నారు.ఆంధ్రప్రదేశ్, బీహార్ లలో రాజకీయ మిత్రపక్షాల ప్రయోజనాలకు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న ధోరణిపై బిజెడి అభ్యంతరం చెబుతోంది. 20 మంది లోక్ సభ ఎంపిలతో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి దోహదపడిన ఒడిశాను పక్కన పెట్టడాన్ని బీజేడీ నేతలు తప్పు పడుతున్నారు

# జెండా మోసేదెవరు...

**ఒంగోలు, జనవరి 7, పెన్ పవర్:** బాపట్ల జిల్లాలోని పర్చూరు నియోజకవర్గంలో వైసీపీ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. మొన్నటి ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసిన ఎన్ఆర్ఐ యడం బాలాజీ నియోజకవర్గంలో లేకుండా అడ్రస్ లేకుండా పొయ్యారు. ఎన్నకల ఫలితాలు వెలువడగానే ఫ్లైట్ ఎక్కేసిన ఆయన అమెరికాలో సొంత వ్యాపారాలు చూసుకుంటూ పార్టీ వ్యవహారాలను పట్టించుకోవడమే మానేశారంట. దాంతోపర్చూరు నియోజకవర్గంలో వైసిపి జెండా మోసే నాయకుడు కరువయ్యాడు.పర్చూరుకు కొత్త ఇన్జార్జిని నియమించాలనీ వైసిపి అధిష్టానం చూస్తుందట. ఇప్పటికే పార్టీ ఆవిర్భావం నుంచి నలుగురు ఇన్‌ఛార్జులను మార్చిన వైసీపీ ఈ సారి లోకల్ వ్యక్తులనే నియమించాలని చూస్తుందట. మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి కుమారుడు గాదె మధుసూదన్ రెడ్డిని నియమించాలన్న ఆలోచనలో వైసీసీ అధ్యక్షుడు జగన్ ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇటీవల పులివెందులకు వచ్చిన జగన్ ప్రస్తుత ఇన్చార్చ్‌గా ఉన్న యడం బాలాజీకి కొత్త వారికి బాధ్యతలు అప్పగిస్తునట్లు సమాచారం ఇచ్చారట.గాదే మధుసూదన్ రెడ్డి సొంత ఊరు పర్చూరు నియోజకవర్గంలోని ఇంకొల్లు మండల పరిధిలోకి వస్తుంది .. ఇటు మాజి మంత్రి గాదే వెంకటరెడ్డి పలు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన అనుభవంతో పాటు ఆ కుటుంబానికి నియోజకవర్గంలో సొంత క్యాడర్ కూడా ఉంది.. దాంతో పర్చూరు వైసీపీ బాధ్యతలను గాదే కుటుంబానికి అప్పగించాలని జగన్ ఆలోచిస్తున్నారంట. వైసిపి పార్టీ ఏర్పడినప్పటి నుంచి ఇంతవరకు పర్చూరు నియోజకవర్గంలో బోణి కొట్టలేదు. వరుస ఓటములతో నియోజకవర్గంలో వైసీసీ బలహీనంగా మారిపోయింది.పర్చూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు జరిగిన ఎన్నికలో టీడీపీ ఏడు సార్లు విజయం సాధించగా కాంగ్రెస్ నాలుగు సార్లు విజయం సాధించింది. వైసీపీ ఆవిర్భావం తర్వాత ఇప్పటివరకు నియోజకవర్గంలో టీడీపీ జెండానే ఎగురుతుంది. ఎన్నికల సమయంలో నియోజకవర్గంలో విజయం సాధించేందుకు అభ్యర్థులను మార్చి మార్చి ప్రయోగించినా వైసీపీ విజయం సాధించలేకపోయింది. నియోజకవర్గంలో వరుసగా మూడుసార్లు పోటీ చేసిన వైసీపీ ప్రతిసారి ప్రయోగాలతో కొత్తవారిని బరిలోకి దింపినా విజయం సాధించలేకపోయింది. ఎన్నికల సమయంలో వచ్చిన కొత్త నేతను స్థానిక క్యాడర్ వ్యతిరేకించడంతో పాటు సదరు అభ్యర్థికి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను అవగాహన చేసుకునేందుకు సమయం సరిపోయేది. అందుకే నియోజకవర్గంలో ఒక్కసారి కూడా వైసీపీ విజయం సాధించలేకపోయిందన్న అభిప్రాయం ఉంది.ప్రధానంగా నియోజకవర్గంలో బలమైన నేతగా ముద్రపడ్డ టీడీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును వైసీపీ ఎదుర్కోలేకపోయింది. 2014 ఎన్నికల నుంచి మొన్నటి ఎన్నికల దాకా హ్యాట్రిక్ విజయాలతో పర్చూరులో తిరుగులేని నేతగా ఎదిగారు ఏలూరి సాంబశివరావు. 2014 ఎన్నికల్లో తొలిసారి విజయం సాధించిన ఏలూరి సాంబశివరావు ఆ తరువాత సొంత ఇమేజ్ ను పెంచుకుంటూ వచ్చారు. 2019 ఎన్నికల్లో జరిగిన ఎన్నికల్లో రాష్ట్రమంతా ఫ్యాన్ పార్టీ హవా నడిచిన నియోజకవర్గంలో ఏలూరు సాంబశివరావు గెలుపును అడ్డుకోలేకపోయింది. ఆ ఎన్నికల్లో నియోజకవర్గంలో సీనియర్ రాజకీయ నేత దగ్గుబాటి వెంకటేశ్వరరావు పై సాంబశివరావు గెలుపొందారు.

## గోదావరి జిల్లాల్లోబరులు సిద్ధం

**రాజమండ్రి, జనవరి 7, పెన్ పవర్::** రాష్ట్రంలో సంక్రాంతి పండగ అంటే ఫస్ట్ గుర్తొచ్చేది కోడి పందేలు. గతంలో కొన్ని ప్రాంతాలకే పరిమితం అయిన ఈ పందేల కల్చర్.. ఇప్పుడు చాలా జిల్లాలకు పాకింది. ఒకప్పుడు సరదాగా సాగిన కోడి పందేలు.. ఇప్పుడు మంచి బిజినెస్ అయ్యిందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. అందుకే చాలామంది కోళ్లను పెంచడం, వాటిని విక్రయించడం, బరులు నిర్వహించడం ద్వారా కోట్లాది రూపాయలు కూడబెడుతున్నారనే అభిప్రాయాలు ఉన్నాయి.నిర్వాహకులు కోళ్ల పందెం కట్టినందుకు కొంత, గెలిచిన వారి నుంచి కొంత వాటా తీసుకుంటారు. అంతేకాకుండా బరుల వద్ద సైకిల్, టూవీలర్ పార్కింగ్ నుంచి మద్యం, ఇతర దుకాణదారుల వరకు పెద్దమొత్తంలో డబ్బులు వసూలు చేస్తారు. దీంతో పందేల పేరుతో సామాన్యుల జేబులు గుల్ల చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.అతి తక్కువ రోజుల్లో కోట్లు రూపాయలు కూడబెట్టుకునే అవకాశం ఉండటంతో.. వివిధ జిల్లాల్లో ఈ సంస్కృతి పెరుగుతోంది. పండగ సంప్రదాయం పేరుతో పందేలు నిర్వహిస్తుండటంతో.. ఆపేవారు ఉండరని నిర్వాహకులు భావిస్తున్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో ఇప్పటి నుంచే బరుల ఏర్పాట్లు ప్రారంభించారు. మరోవైపు కృష్ణా, గుంటూరు జిల్లాల్లోనూ ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి.కోడి పందేలను చూడటానికి, పందేలు కాయడానికి ఏపీలోని ఇతర జిల్లాలతో పాటు.. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నుంచి సినీ నటులు, బడా వ్యాపారులు వస్తారు. కేవలం పండగ రోజుల్లోనే కోట్ల రూపాయలు చేతులు మారనున్నాయనే టాక్ ఉంది. ఈ ఏడాది.. 12 నుంచి 15 వరకు నాలుగు రోజులు కోడి పందేల నిర్వహించడానికి ఏర్పాట్లు చకాచకా చేస్తున్నారు.పంట పొలాలను చదును చేసి.. చుట్టూ కంచె వేస్తున్నారు. అక్కడే టెంట్లు ఏర్పాట్లు చేస్తున్నారు. వాహనాల కోసం మట్టి రోడ్లు వేస్తున్నారు. కోడి పందేలకు వచ్చే వారి కోసం ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. బిర్యానీ, భోజన హోటళ్లు, బెల్ట్ షాపులు ఉండేలా చూసుకుంటున్నారు. వీటిని ఏర్పాటు చేసుకోవాలనుకునే వారి నుంచి కూడా నిర్వాహకులు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు.గతంలో ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పందేలు ఉండేవి. ఇప్పుడు ఇతర జిల్లాల్లోనూ పందేల నిర్వహణకు బరులు సిద్ధం చేస్తున్నారు. దీంతో పందెం కోళ్లకు బాగా డిమాండ్ పెరిగింది. కేవలం సంక్రాంతి కోసమే ప్రత్యేకంగా కోడి పుంజులను పెంచేవారు పెరిగారు. ఒక్కో పుంజు ధర రూ.25 వేల నుంచి రూ.2 లక్షల వరకు ఉందని పెంపకందారులు చెబుతున్నారు.కోడి పందేలపై గతంలో పోలీసులు సీరియస్ యాక్షన్ తీసుకునేవారు. భోగి పండగకు ముందు వరకు కోడి పందేల నిర్వహణకు వీలు లేదని పోలీసులు స్పష్టం చేశారు. కోళ్లకు కత్తులు కట్టేవారిని బైండోవర్లు చేశారు. కానీ.. కొందరు నేతలు, పెద్దల నుంచి ఒత్తిడి రావడంతో.. పోలీసులు సైలెంట్ అయ్యారనే ప్రచారం జరుగుతోంది. మొత్తానికి ఈసారి ఏపీలో సంక్రాంతి వేరే లెవల్ ఉంటుందనే టాక్ నడుస్తోంది.

## అన్నదాత సుఖీభవ పంపిణీకి ఏర్పాట్లు

**గుంటూరు, జనవరి 7, పెన్ పవర్:** రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయనుంది. కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకంతో కలిపి ఈ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. ఈ స్కీమ్ అమలుకు సర్కార్ ప్రయత్నాలు మొదలుపెట్టింది.ఏపీలో కూటమి ప్రభుత్వం...ఎన్నికల హామీల్లో ఒక్కొక్కటి అమలు చేసేందుకు ప్రయత్నిస్తుంది. తాజాగా అన్నదాత సుఖీభవ పథకంపై ప్రభుత్వం అప్డేట్ ఇచ్చింది. కొత్త సంవత్సరంలో రైతులకు శుభవార్త చెప్పింది. రైతుల సంక్షేమానికి సంబంధించిన అన్నదాత సుఖీభవ పథకం అమలుపై ఇటీవల కేబినెట్ లో చర్చించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద రైతులకు పెట్టుబడి సాయంగా ఏడాదికి మూడు విడతల్లో రూ.6 వేలు ఇస్తుంది. పీఎం కిసాన్ నిధులతో కలిపి రూ.20 వేలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.పీఎం కిసాన్ నిధులు తరహాలో మూడు విడతలుగా రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయాలని భావిస్తుంది. ఈ మేరకు కేంద్రం ఒక్కో విడతలో ఎంత మొత్తం నిధులు విడుదల చేస్తుంది, రాష్ట్ర ప్రభుత్వం ఎంత విడుదల చేయాలని విషయాలపై చర్చిస్తుంది. త్వరలోనే అన్నదాత సుఖీభవ విధి విధానాలను ఖరారు చేసి పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను త్వరలోనే విడుదల చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. అర్హత ఉన్న ప్రతిరైతుకు ఏడాదికి రూ. 20వేలు అందిస్తామని కూటమి నేతలు చెబుతున్నారు. ఈ మేరకు ఇటీవల బడ్జెట్ లో అన్నదాత సుఖీభవ పథకానికి రూ. 4,500 కోట్లను కేటాయించారు.అన్నదాత సుఖీభవ నిధులను ఈ ఏడాది మే నెలలో విడుదల చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఇటీవల నరసాపురంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ...అన్నదాత సుఖీభవ పథకంపై కీలక వ్యాఖ్యలు చేశారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మత్స్యకారులకు మే నెలలోనే రూ.20 వేలు అందిస్తుందన్నారు.వైసీపీ హయాంలో రైతుభరోసా పేరిట రైతులకు పెట్టుబడి సాయం అందించేవారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పేరిట కేంద్రం ఏటా అందించే రూ.6 వేలకు మరో రూ.7,500 కలిపి ఏటా రూ.13,500 అందించేవారు. ఎన్నికల హామీల్లో ఈ మొత్తాన్ని రూ.20 వేలకు పెంచుతామని కూటమి పార్టీలు ప్రకటించాయి. కూటమి ప్రభుత్వం ఈ హామీ అమలుపై దృష్టి సారించింది. మూడు విడతల్లో రూ. 20 వేలు సాయం అందించేందుకు ప్రయత్నాలు చేస్తుంది. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పేరిట పోర్టల్ ప్రారంభించింది. అన్నదాత సుఖీభవ పథకం కింద పీఎం కిసాన్ నిధులు రూ.6 వేలకు మరో 14 వేలు కలిపి రూ.20 వేలు అందించనున్నారు

## గంజాయిపై ఉక్కుపాదం

**విశాఖపట్టణం, జనవరి 7, పెన్ పవర్:** ఏపీలో గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నారు. గంజాయి తోట కనిపిస్తే కొట్టేయండి లేదా కాల్చేయండి అని ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లాసాగు చేస్తున్న 8 ఎకరాల గంజాయి తోటల్ని అధికారులు ధ్వంసం చేశారు. అల్లూరి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చుతామని పోలీసులు చెబుతున్నారు. ఎక్కడైనా గంజాయి సాగు చేస్తున్నట్లు కనిపించినా, గంజాయి అక్రమ రవాణా గురించి తెలిసినా, డ్రగ్స్ ఉన్నట్లు గుర్తించినా వెంటనే 1972 నెంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. నేరాల నియంత్రణకు డ్రోన్లు, టెక్నాలజీ వినియోగించాలని ఏపీ సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. ఈ క్రమంలో పెదబయలు మండలంలోని కంతుర్లకు చేరుకున్న అధికారులు డ్రోన్ల సాయంతో గంజాయి సాగు చేస్తున్నట్లు గుర్తించారు. గంజాయి సాగు నివారించేందుకు ఏర్పాటు చేసిన ఈగల్ ఐజీ రవికృష్ణ, ఎస్పీ అమిత్ బర్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, అటవీశాఖ అధికారులు పాతపాడు గ్రామంలో 8 ఎకరాల్లో సాగవుతున్న గంజాయి (కానబిస్) తోటను ధ్వంసం చేశారు. జిల్లాలో కొన్ని రోజుల కిందట సైతం డ్రోన్ల ద్వారా పలుచోట్ల గంజాయి సాగు గుర్తించిన అధికారులు తోటల్ని ధ్వంసం చేశారు.ఇది అక్రమ సాగు నియంత్రణ కోసం చేపట్టిన ఆపరేషన్. ఈ ఆపరేషన్లో డ్రోన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సేవలు, o1 టూల్స్ ను ఉపయోగించి ఈ గంజా సాగులను గుర్తించి, వాటిని నాశనం చేయడంలో సహకరించాయని రవికృష్ణ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకూ మొత్తం 2,000 ఎకరాలను డ్రోన్ సర్వే బృందం పర్యవేక్షించింది. డ్రోన్ల ద్వారా గంజాయి సాగును గుర్తించి, గంజాయి తోటల్ని నాశనం చేయడం తమ లక్ష్యమన్నారు. అనంతరం వ్యక్తిగతంగా పాతపాడు గ్రామ ప్రజలతో సమావేశమై గంజాయి సాగువల్ల కలిగే దుష్ప్రరిణామాలు వివరించారు. వీటి కేసులలో ఇరుక్కుని జైలుకు వెళితే జీవితం నాశనం అవుతుందని వారికి నష్టాలపై అవగాహన కల్పించారు.గిరిజనులు చేసే గంజా సాగు వల్ల గ్రామంతో పాటు సమాజం భవిష్యత్తుకు ఏర్పడే హానిని ప్రస్తావించారు. గిరిజనులు, గ్రామస్తులు ఇక నుంచి ఇలాంటి అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనకుండా ప్రతిజ్ఞ చేయించారు. వారికి ప్రత్యామ్నాయ పంటలను అందించడానికి పోలీసులు, రెవెన్యూ, అటవీశాఖలు సాయం చేస్తాయని హామీ ఇచ్చారు. ఈ ఏడాది పాతపాడులో కింగ్ బీన్స్, రాజ్మ, మిల్లెట్ వంటి ప్రత్యామ్నాయ పంటలను అందజేసినట్లు తెలిపారు.అల్లూరి సీతారామరాజు పోలీస్ విభాగం, స్థానిక గ్రామాలతో కలిసి మరింత శాశ్వతమైన, చట్టబద్ధమైన వ్యవసాయ పద్ధతుల వైపు మారేందుకు సహాయం చేస్తామన్నారు. మెరుగైన భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలని వారికి సూచించారు. ఈ ఆపరేషన్ లో భాగంగా ఈగల్ ఐజీ రవి కృష్ణ, ఈగల్ ఎస్పీ నాగేశ్ బాబు, జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, డీఎస్పీ ప్రమోద్, డీఈవో బ్రహ్మాజీరావు, ఫారెస్ట్ అధికారులు, జల్లా పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియాను ఎలా ఓడించాలో మాకు బాగా తెలుసు..: దక్షిణాఫ్రికా పేసర్




హైదరాబాద్ పెన్ పవర్: పదేళ్ల తరువాత బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని గెచుకున్న ఆస్ట్రేలియా.. వరుసగా రెండో సారి డబ్ల్యూటీసీ (%ౌజ%) ఫైనల్ చేరిన విషయం తెలిసిందే. ఈ ఏడాది జూన్‌లో జరిగే ఫైనల్లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది. ఇంగ్లాండ్‌లోని ఐకానిక్ లార్డ్స్ వేదికగా ఇరు జట్లు గద కోసం పోరాడనున్నాయి. ఈ క్రమంలో కమ్మిన్స్ సేనకు సఫారీ పేసర్ రబడా హెచ్చరికలు పంపాడు. ఆస్ట్రేలియాను ఎలా ఓడించాలో తమకు బాగా తెలుసని అన్నాడు."దక్షిణాఫ్రికా %జం% ఆస్ట్రేలియా.. ఇరు జట్ల మధ్య ఎప్పుడూ తీవ్రమైన పోటీ ఉంటుంది. మైదానంలో ఇరు జట్ల ప్లేయర్లు ఒకేలా కష్టపడతారు. మ్యాచ్‌పై పైచేయి సాధించాలన్న కసి ప్రతి సంధర్భంలోనూ కనిపిస్తుంది. వారిపై ఎలా ఒత్తిడి పెంచాలో మాకు తెలుసు.. వారిని ఎలా ఓడించాలో కూడా మాకు తెలుసు.." అని రబాడ అన్నాడు.

దక్షిణాఫ్రికా గత ఏడాదిలో తమ ప్రదర్శనతో అందరినీ ఆశ్చర్యపరిచింది. స్వదేశంలోపాటు విదేశీ సిరీస్‌లను గెలుచుకుంది. రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో దక్షిణాఫ్రికా ఫైనల్‌కు చేరాలంటే తొలి టెస్టులో పాకిస్థాన్‌ను ఓడించాలి. కానీ, ఏకంగా వైట్ -వాష్ చేసి మన పొరుగు దేశపు జట్టు(పాకిస్థాన్)ను స్వదేశానికి పంపింది. అయితే, కంగారూలను ఓడించడం రబాడ అనుకున్నంత సులభం కాదు. %ౌజ% డిఫెండింగ్ ఛాంపియన్.. ఆసీస్. ఇంగ్లండ్ పిచ్‌లపై వారికున్నంత అవగాహన మరే పర్యాటక జట్టుకు ఉండదు. బ్యాక్-టు-బ్యాక్ టైటిల్స్ గెలిచిన మొదటి జట్టుగా అవతరించే అవకాశాన్ని కంగారూలు అంత ఈజీగా వదిలిపెట్టరు. రెండు జట్లలోనూ ప్రపంచ స్థాయి పేసర్లు ఉండడంతో డబ్ల్యూటీసీ ఫైనల్ పోరు ఆసక్తికరంగా సాగనుంది. దక్షిణాఫ్రికా బౌలింగ్ విభాగానికి కగిసో రబడా నాయకత్వం వహిస్తుండగా.. ఆసీస్ పేస్ విభాగానికి ఆ జట్టు సారథి పాట్ కమిన్స్ నేతృత్వం వహిస్తున్నాడు.

**అగ్రస్థానంలో సఫారీ జట్టు**

ప్రస్తుతం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(%ౌజ%) సైకిల్‌లో 69.44 శాతం విజయాలతో ప్రొటీస్ జట్టు టేబుల్-టాపర్‌గా కొనసాగుతుండగా.. 63.730 విజయాలతో ఆస్ట్రేలియా రెండవ స్థానంలో ఉంది. ఇక బోర్డర్- గవాస్కర్ ట్రోఫీని 1-3తేడాతో చేజార్చుకున్న టీమిండియా 50 శాతం విజయాలతో మూడో స్థానంలో కొనసాగుతోంది.

# ఇంతకీ మహ్మద్ షమీ ఏమైపోయాడు?: రవిశాస్త్రి

- 2023 వన్డే వరల్డ్ కప్ తర్వాత జట్టుకు దూరమైన షమీ
- గాయంతో బాధపడుతూ ఎన్.సి.ఏలో రిహాబిలిటేషన్
- షమీ ఇప్పుడెక్కడున్నాడు అంటూ రవిశాస్త్రి వ్యాఖ్యలు
- తానైతే షమీని కూడా ఆసీస్ టూర్ కు ఎంపిక చేసేవాడ్నని వెల్లడి



హైదరాబాద్ పెన్ పవర్: టీమిండియాలో అగ్రశ్రేణి పేసర్ గా ఎదిగిన మహ్మద్ షమీ... 2023 వన్డే వరల్డ్ కప్ తర్వాత గాయం బారినపడి పెద్దగా అంతర్జాతీయ క్రికెట్ ఆడలేదు. షమీకి తగిలిన గాయం ఏంటో, అతడు ఎందుకు ఇన్నాళ్లు జట్టుకు దూరంగా ఉన్నాడో స్పష్టత లేదు. షమీ దేశవాళీ క్రికెట్ ఆడుతున్నా, ఫిట్ నెస్ లేదంటూ బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి అతడ్ని పరిగణనలోకి తీసుకోలేదు. దీనిపై టీమిండియా మాజీ కోచ్ రవిశాస్త్రి స్పందించారు. ఇంతకీ షమీ ఏమైపోయాడు అని ప్రశ్నించారు. షమీకి ఏమైందన్న విషయంపై మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని చూసి తాను ఆశ్చర్యపోయానని వెల్లడించారు. షమీ ఎక్కడున్నాడు? గాయం నుంచి కోలుకున్నాడా? జాతీయ క్రికెట్ అకాడమీకి వెళ్లిన షమీ అక్కడ ఎన్ని రోజులు ఉన్నాడు? ఎందుకు షమీ గురించి సరైన సమాచారం బయటికి రావడంలేదు అని రవిశాస్త్రి ప్రశ్నించారు. ఒకవేళ తనకే అధికారం ఉండుంటే, ఆస్ట్రేలియా టూర్ కోసం ఎంపిక చేసిన టీమిండియాలో షమీని కూడా చేర్చేవాడినని అన్నారు. అతడు కోలుకోకపోతే జట్టుతో పాటే ఉంటూ రిహాబిలిటేషన్ జరిగేలా చూసేవాడినని వివరించారు. షమీకి ఎంతో అనుభవం ఉందని, ఆస్ట్రేలియా టూర్ కు అతడ్ని కూడా ఎంపిక చేసి ఉంటే టీమిండియా బౌలింగ్ విభాగం చాలా బలంగా ఉండేదని అభిప్రాయపడ్డారు.

# ఛాంపియన్స్ ట్రోఫీకి వైస్ కెప్టెన్‌గా స్టార్ క్రికెటర్!

**స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు!**
**బీసీసీఐ సెలక్టర్లు యోచిస్తున్నట్టుగా కథనాలు**
**బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో అదరగొట్టిన బుమ్రా**
**రెండు మ్యాచ్‌ల్లో కెప్టెన్‌గానూ రాణించి ఆకట్టుకున్న స్టార్ పేసర్**



హైదరాబాద్ పెన్ పవర్: ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఆరంభానికి సమయం దగ్గరపడుతోంది. పాకిస్థాన్, దుబాయ్ వేదికగా వచ్చే నెలలో ఈ మెగా టోర్నీ జరగనుంది. భారత జట్టుని బీసీసీఐ సెలక్షన్ కమిటీ మరికొన్ని రోజుల్లోనే ప్రకటించనుంది. జట్టు సారథిగా రోహిత్ శర్మ ఖరారైనట్టు కథనాలు వెలువడుతున్నాయి. అయితే, వైస్ కెప్టెన్‌గా ఎవర్ని ఎంపిక చేస్తారనే ఉత్కంఠ క్రికెట్ వర్గాల్లో నెలకొంది.భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా వెన్నునొప్పి గాయం నుంచి కోలుకుంటే వైస్ కెప్టెన్‌గా సెలక్టర్లు ఎంపిక చేస్తారని 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పేర్కొంది. పరిమితి ఓవర్ల క్రికెట్‌లో వైస్ కెప్టెన్‌గా బుమ్రాను పరిగణనలోకి తీసుకున్న సందర్భాలు చాలా తక్కువ కావడంతో ఈ తాజా కథనం క్రికెట్ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.మాజీ కోచ్ రాహుల్ ద్రావిడ్ హయాంలో వన్డే, టీ20 జట్లకు హార్దిక్ పాండ్యా వైస్ కెప్టెన్‌గా వ్యవహరించేవాడు. కొన్నిసార్లు కేఎల్ రాహుల్ కూడా ఆ బాధ్యతలు నిర్వహించాడు. అయితే, కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టాక వన్డేలు, టీ20లలో వైస్ కెప్టెన్ బాధ్యతలను శుభ్‌మాన్ గిల్‌కు అప్పగిస్తున్నారు. అయితే, ఇటీవల ముగిసిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో అద్భుత వ్యక్తిగత ప్రదర్శనతో పాటు రెండు మ్యాచ్‌లకు కెప్టెన్‌గానూ వ్యవహరించి రాణించిన బుమ్రాకు ఛాంపియన్స్ ట్రోఫీలో వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయని సెలక్టర్లు యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఆస్ట్రేలియాలో భారత్ గెలిచిన ఏకైక టెస్ట్ మ్యాచ్‌కు అతడే సారథిగా వ్యవహరించిన విషయం తెలిసిందే.కాగా, ఆస్ట్రేలియాతో జరిగిన చివరి టెస్టులో గాయపడ్డ జస్ప్రీత్ బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులోకి రావడం దాదాపు ఖాయమే. ఆ సమయానికి కోలుకోనున్నాడు. అయితే ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఫిబ్రవరి 6 నుంచి ఇంగ్లాండ్‌తో జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు అందుబాటులోకి రావడంపై ఇంకా స్పష్టత రాలేదు.

**సీరత్ కపూర్ స్టైల్ కూడా ఆమెలాగే చాలా మధురంగా ఉంటుంది**



# 'గోట్' సినిమా వల్ల డిప్రెషన్‌లోకి వెళ్లా



టాలీవుడ్ లో ఇప్పుడు మంచి డిమాండ్ ఉన్న హీరోయిన్లలో మీనాక్షి చౌదరి ఒకరు. ఓవైపు స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూనే, మరోవైపు యంగ్ హీరోల సరసన హీరోయిన్ గా చేస్తోంది. గతేడాది అర డజను చిత్రాలతో అలరించిన ఈ బ్యూటీ.. ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్ట్స్ లో నటిస్తోంది. ఆమె నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా సంక్రాంతి పండగకు విడుదల కాబోతోంది. ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో మీనాక్షి మాట్లాడుతూ 'ది గోట్' సినిమా తర్వాత తనపై విపరీతంగా ట్రోల్స్ వచ్చాయని, దాంతో డిప్రెషన్‌లోకి వెళ్లిపోయాయని తెలిపింది.లేటెస్ట్ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి తన జీవితంలోని కష్టమైన అధ్యాయాన్ని పంచుకుంది. తలపతి విజయ్ సరసన హీరోయిన్ గా నటించిన 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' విడుదలైన తర్వాత ఆన్‌లైన్‌లో ఆమెను చాలా ట్రోల్ చేసారని వెల్లడించింది. "గోట్ సినిమాలో నటించిన తర్వాత, నన్ను చాలా మంది ట్రోల్ చేశారు. అవి చూసి ఎంతో బాధపడ్డాను. నేను ఒక వారం పాటు డిప్రెషన్ లోకి వెళ్ళాను. కానీ 'లక్కీ భాస్కర్' చిత్రంతో నాకు మంచి ప్రశంసలు వచ్చాయి. ఇప్పటి నుండి నేను మంచి సినిమాలు చేయడంపైనే దృష్టి పెట్టాలని అప్పుడే గ్రహించాను" అని మీనాక్షి తెలిపింది.వెంకట్ ప్రభు దర్శకత్వంలో విజయ్ ద్విపాత్రాభినయం చేసిన యాక్షన్ థ్రిల్లర్ "ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్"(ది గోట్). ఇందులో మీనాక్షి చౌదరి, స్నేహ, ప్రభుదేవా, ప్రశాంత్, లైలా కీలక పాత్రలు పోషించారు. కథానుగుణంగా సినిమాలో మీనాక్షి పాత్రను విజయ్ పాత్ర చంపేస్తుంది. మీనాక్షి క్యారక్టర్ కు ఎక్కువ స్పేస్ కూడా లేదు. తొలి రోజే మిశ్రమ స్పందన తెచ్చుకున్న ఈ చిత్రం.. విజయ్ స్టార్ పవర్ తో బాక్సాఫీస్ వద్ద గట్టెక్కింది. 440 455.63 కోట్ల వసూళ్లతో 2014లో అత్యధిక కలెక్షన్స్ సాధించిన తమిళ చిత్రంగా నిలిచింది. అయితే ఈ సినిమా తర్వాత తనపై బాగా ట్రోలింగ్ జరిగినట్లుగా మీనాక్షి చెబుతోంది.ఇకపోతే 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో విక్టరీ వెంకటేష్ తో కలిసి నటిస్తోంది మీనాక్షి చౌదరి. ఇదొక ఎక్స్ కాప్, ఎక్స్ గర్ల్ ఫ్రెండ్, ఎక్సలెంట్ వైఫ్ ల మధ్య జరిగే ట్రయాంగిల్ క్రైమ్ ఎంటర్టైనర్ గా ప్రచారం చేయబడుతోంది. ఇందులో పోలీసాఫీసర్ గా, వెంకీ మాజీ ప్రేయసిగా మీనాక్షి కనిపించనుంది. పోలీస్ క్యారక్టర్ చేయాలనేది తన డ్రీమ్ అని, కెరీర్ తొలినాళ్లలోనే అలాంటి పాత్ర చేసే అవకాశం రావడం ఎంతో ఆనందంగా ఉందని, ఎంటర్టైనింగ్ గా సాగే కాప్ రోల్ నటించడం కొత్త అనుభూతిని పంచిందని ఓ ఇంటర్వ్యూలో చెప్పింది.'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకి అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. ఇందులో మీనాక్షితో పాటుగా మరో హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ నటించింది. వెంకటేష్ భార్యగా, నలుగురు పిల్లల తల్లి పాత్రలో ఐశ్వర్య కనిపించనుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషన్స్ కంటెంట్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. సాంగ్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. సంక్రాంతికి తప్పకుండా సక్సెస్ సాధిస్తుందని నిర్మాత దిల్ రాజు ధీమాగా ఉన్నారు. 2025 జనవరి 14న తేదీన ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది. ఇక మీనాక్షి చౌదరి ప్రస్తుతం నవీన్ పొలిశెట్టితో కలిసి 'అనగనగ ఒక రాజు' అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే.

**కృతి సనన్ లేటెస్ట్ లుక్ ఫ్యాషన్ హిట్**



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com